RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, జులై 11, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 76 | పేజీలు: 8 | వెల : రూ.1




**హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం: మహేశ్‌గౌడ్**

# రైతుల కళ్లల్లో ఆనందమే మా ఆశయం: సీఎం ఏ. రేవంత్‌రెడ్డి

## 30 నెలల్లో వ్యవసాయ రంగానికి రూ.1.70 లక్షల కోట్లు - ఖమ్మంలో రైతు ఆశీర్వాద సభలో కీలక ప్రకటనలు



రాష్ట్రంలోని రైతుల కళ్లల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆశీర్వాద సభా వేదికగా అశేషంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి చెప్పారు. శుక్రవారం చింకాని మండలం జగన్నాధపురం లో జరిగిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. వానాకాలం సీజ్ రైతు భరోసా తుది విడత నిధులు విడుదల చేసారు. భూములకు సంభంధించి ఈ పట్టాదార్ పాస్ బుక్స్ జారీ చేసారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం పండుగ చేయాలని, రైతును రాజును చేయాలన్న ఆలోచనతోనే గడిచిన 30 నెలల్లో 1 లక్ష 70 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగంపై ఖర్చు చేశామని చెప్పారు. రైతు భరోసా కింద గత ఏడాది జూన్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. 30 నెలల్లో రైతు భరోసా కింద 36,135 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని పెద్దలు చెప్పారని, రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే మా ఆశయమని అన్నారు. రైతు భరోసా, రుణ మాఫీ, బీమా, గిట్టుబాటు ధరలు, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, నష్టపరిహారం.. ఇలా రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన 30 నెలల్లో 1.70 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. సగటున ప్రతి నెలా రూ. 5,500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటికి రాష్ట్రం రూ. 8.11 లక్షల కోట్ల మేరకు అప్పులు ఉండగా, ఎంతో సమయస్ఫూర్తితో రాష్ట్రాన్ని నడిపిస్తూ గత ప్రభుత్వ పథకాలతో పాటు అదనంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలన్నీ కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను ఉదహరించారు. ఎకరాకు రూ. 12 వేలకు పెంచి రైతు భరోసా అందిస్తున్నామన్నారు. 30 నెలల్లో రూ. 80 వేల కోట్ల మేరకు వడ్లను కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వ పథకాలతో పాటు అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు జారీ, సన్నబియ్యం పంపిణీ, 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు అందించడం, బ్యాంకుల లింకేజీతో 60 వేల కోట్ల మేరకు రుణాలు అందించడం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు పండుగ సారెగా ఇందిరమ్మ చీరలు అందించడంతో పాటు ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 67,717 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి అనేక అంశాలను వివరించారు. వచ్చే శాసనసభ ఎన్నికల 2029 మే, జూన్ లో జరుగుతాయని అంచనా వేసిన ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో లోక్సభ స్థానాలు 17 నుంచి 26కు, శాసనసభ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వాకిటి శ్రీహరి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ఆషాఢ బోనాలు తెలంగాణ గంగా-జమున తెహజీబ్‌కు ప్రతీక: మంత్రి కొండా సురేఖ

## జూలై 16 నుంచి గోల్కొండ బోనాల ఉత్సవాలు - భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్, జూలై 10 (వాయిస్ టుడే): హైదరాబాద్‌లో ప్రతి ఏడాది నిర్వహించే ఆషాఢ బోనాల ఉత్సవాలు తెలంగాణ గంగా-జమున తెహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, వారు ప్రదర్శించే లౌకిక స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. శుక్రవారం గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి దేవస్థానంలో మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన ఆషాఢ బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జూలై 16 నుంచి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులకు ఆమె పలు కీలక సూచనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ, జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరిగే గోల్కొండ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సంప్రదాయం ప్రకారం మొదటి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీ అని పేర్కొన్న మంత్రి, జూలై 16న లంగర్‌హౌస్ కూడలి నుంచి ప్రారంభమయ్యే బోనం సమర్పణ, తొట్టెల రథం ఊరేగింపు, మెట్ల పూజకు

(మిగతా 2వ పేజీలో)

# అందుబాటులోకి రానున్న కోచ్ ఫ్యాక్టరీ



వరంగల్, జూలై 10, (వాయిస్ టుడే ) : హనుమకొండ జిల్లా కాజీపేట మండలం అయోధ్యపురంలో నూతనంగా నిర్మించిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ఫ్యాక్టరీలో అతి త్వరలోనే ఉత్పత్తి పనులను ప్రారంభిస్తామని, భవిష్యత్తులో దేశ అవసరాలకు తగ్గట్టుగా సరికొత్త నూతన తరం కోచ్‌లను ఇక్కడే తయారు చేస్తామని రైల్వే బోర్డు ఛైర్మన్, సీఈవో సతీశ్ కుమార్ స్పష్టం చేశారు. అయోధ్యపురంలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ప్రాంగణమంతా కలియతిరిగిన ఉన్నతాధికారుల బృందానికి, నిర్మాణ ప్రగతి, షెడ్ల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనపై అధికారులు రైల్వే బోర్డు ఛైర్మన్‌కు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పూర్తి స్థాయి వివరాలను వివరించారు. అనంతరం సతీశ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. కాజీపేట ఆర్ఎంయూలో విభిన్న రకాల రైల్వే కోచ్‌ల తయారీకి, వ్యాగన్ల మరమ్మతులకు అవసరమైన అన్ని రకాల అత్యాధునిక భారీ యంత్రాలు, సాంకేతిక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక యువతకు లభించే ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనపై తాము ప్రత్యేక దృష్టి సారించామని దీనిపై స్థానిక అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దేశీయంగా రైల్వే మౌలిక సదుపాయాల బలోపేతంలో కాజీపేట యూనిట్ భవిష్యత్తులో కీలక పాత్ర పోషించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా సౌత్, నార్త్ ఇండియాలను అనుసంధానించే కీలక జంక్షన్ అయిన కాజీపేట రైల్వేస్టేషన్‌ను కూడా సతీశ్‌కుమార్ సందర్శించారు. అక్కడ ప్రయాణికులకు అందుబాటులో ఉన్న కనీస వసతులు, ప్లాట్‌ఫారాల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్‌భారత్ పథకం కింద ఈ స్టేషన్‌లో జరుగుతోన్న ఆధునీకరణ పనులు, ప్రపంచ స్థాయి సౌకర్యాల కల్పన, నూతన భవన నిర్మాణ పురోగతిని ఆయన క్షుణ్ణంగా సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. చివరగా, సికింద్రాబాద్ పరిధిలోని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్, టెలీకమ్యూనికేషన్స్‌ను సందర్శించిన రైల్వే బోర్డు ఛైర్మన్, భారతీయ రైల్వేల భద్రతలో అత్యంత విప్లవాత్మక మార్పుగా భావిస్తున్న యాంటీ కొలిజన్ సిస్టమ్ కవచ్ 4.0 అమలు తీరును పరిశీలించారు. రైళ్ల ఢీకొట్టుకునే ప్రమాదాలను నివారించే ఈ స్వదేశీ సాంకేతికత పనితీరును, దాని లేటెస్ట్ వర్షన్ సిగ్నలింగ్ నైపుణ్యాలను ప్రత్యక్షంగా ల్యాబ్‌లలో పరిశీలించి, క్షేత్రస్థాయిలో దీని విస్తరణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.





# కవిత టార్గెట్ కేటీఆర్...

హైదరాబాద్, జూలై 10, (వాయిస్ టుడే ) : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పెను సంచలనం రేగింది. బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం, దాని అనుబంధ సోషల్ మీడియా వైఖరిపై టీఆర్ఎస్ చీఫ్ కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గులాబీ పార్టీ ఖాతాలో ఉన్న రూ.1400 కోట్ల భారీ నిధుల వెనుక క్విడ్ ప్రో కో అవినీతి దాగి ఉందంటూ ఆమె చేసిన ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సొమ్మును తక్షణమే తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ వ్యక్తిగత విమర్శలకు పోలేదని స్పష్టం చేస్తూనే, బీఆర్ఎస్ విధానాలపై విమర్శల పర్వాన్ని ఎక్కుపెట్టారు. తాను మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరుకుంటానంటూ కొందరు పనిగట్టుకుని చేస్తున్న ప్రచారాన్ని కవిత పూర్తిగా ఖండించారు. “నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు” అని ఆమె తేల్చి చెప్పారు. ఒక మహిళ ఒంటరిగా ప్రజాబలంతో ముందుకు సాగుతుంటే ఓర్వలేక, కాంగ్రెస్, బీజేపీలతో చేతులు కలిపి తన ప్రజా పోరాటాలను అణచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. చివరికి టీఆర్ఎస్ అనే పేరు కూడా తనకు దక్కకుండా చేసేందుకు ఏకంగా ఎన్నికల సంఘానికి వెయ్యికి పైగా ఫిర్యాదులు పంపడం బీఆర్ఎస్ భయాందోళనలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలను టార్గెట్ చేస్తూ కవిత ఘాటు విమర్శలు చేశారు. కాళేశ్వరం అవినీతిలో అనకొండ లాంటి హరీశ్‌రావును బీఆర్ఎస్ ఇంకా ముందు పెట్టడం చూస్తుంటే, ఆ పార్టీ భవిష్యత్తు శూన్యమని అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. అలాగే కేటీఆర్ తన మిత్రుడు ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రో కో పద్ధతిలో అక్రమ పర్మిషన్లు ఇచ్చారని, ఇటీవల రూ. 188 కోట్లు వెచ్చించి ‘పయనీర్’ అనే ఇంగ్లీష్ పేపర్‌ను కొనుగోలు చేశారని ఆరోపించారు. డబ్బు బలంతో మీడియా, సోషల్ మీడియాలను గుప్పిట్లో పెట్టుకుని, తమ వార్తలు బయటకు రాకుండా గుంటనక్కల్లా ఫోన్లు చేయిస్తూ అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోడెద్దుల్లా పార్టీని నడపాల్సిన వారే బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ శ్రేణులు తల్లి, చెల్లె అనే కనీస సభ్యత మరచి ఇష్టానుసారంగా ట్రోలింగ్ చేస్తున్నారంటూ కవిత తీవ్రంగా

(మిగతా 2వ పేజీలో)

# వడివడిగా మూసీ ప్రక్షాళన అడుగులు



హైదరాబాద్, జూలై 10, (వాయిస్ టుడే ) : హైదరాబాద్ రూపురేఖలను మార్చే ప్రతిష్టాత్మక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టు తొలి విడత పనుల కోసం రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులలో ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ.4,500 కోట్ల రుణం తీసుకోనుండగా.. మిగిలిన రూ.2,845.12 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే గ్రాంట్ రూపంలో భరించనుంది. ఈ బడ్జెట్‌లో భూసేకరణ ఖర్చులను మినహాయించారు. ఈ పనులను ఈపీసీ విధానంలో చేపట్టనున్నారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరాల సరసన నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ మెగా ప్రాజెక్టు పరిధిలోని ప్రాధాన్యతా ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ రూ.7,345.12 కోట్ల భారీ బడ్జెట్‌కు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సుదీర్ఘ కాలంగా ప్రతిపాదనల దశలో ఉన్న మూసీ సుందరీకరణ, పునరుజ్జీవన పనులు త్వరలోనే క్షేత్రస్థాయిలో వేగవంతం కానున్నాయి. అయితే, ఈ కేటాయించిన నిధులలో కేవలం అభివృద్ధి పనుల వ్యయం మాత్రమే ఉందని భూసేకరణ ఖర్చులను ఇందులో చేర్చలేదని అధికారులు స్పష్టం చేశారు. భూసేకరణకు సంబంధించిన నిధులను ప్రభుత్వం విడిగా కేటాయించనుంది. ఈ భారీ ప్రాజెక్టు మొదటి విడతలో భాగంగా జోన్-1ఏ, జోన్-1బీ పరిధిలోని ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. జోన్-1ఏ కింద హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న నదీ తీరాన్ని, అలాగే జోన్-1బీ కింద ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న పరివాహక ప్రాంతాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నదిలోకి మురుగునీరు చేరకుండా అడ్డుకట్ట వేయడం, నదీ తీరాల వెంబడి పచ్చదనం పెంపొందించడం, పర్యాటక ప్రాంతాలుగా మలచడం, అవసరమైన మౌలిక వసతుల కల్పన ఈ పనుల్లో ప్రధాన భాగం కానున్నాయి. హైదరాబాదీయులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ జోన్లను

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు
శనివారం, జూలై 11, 2026

# ఆషాఢ బోనాలు తెలంగాణ గంగా-జమున తెహజీబ్‌కు ప్రతీక: మంత్రి కొండా సురేఖ

అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. జూలై 16, 19, 23, 26, 30 అలాగే ఆగస్టు 2, 6, 9, 13 తేదీల్లో జరిగే ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, క్యూ లైన్లు, బారికేడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక సిబ్బంది, ప్రత్యేక ఆర్టీసీ బస్సులు తదితర సౌకర్యాలను సమగ్రంగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. దేవాలయ పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ లు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అలాగే గోల్కొండ కోట పరిధిలోని రహదారులు, మెట్లు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్లు, సూచిక బోర్డులు, షెడ్లు తదితర మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. బోనాల ఉత్సవాల కాలంలో పోలీసు శాఖ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, అనుమానితుల ఫొటోలతో కూడిన వాల్ పోస్టర్లను ప్రదర్శిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, బాలింతల సౌకర్యాల విషయంలో అన్ని శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. దైవ సేవకు అంకితమైన శివసత్తులకు బోనాల సమర్పణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సహకరించాలని మంత్రి ఆదేశించారు. భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని, నిండు మనసుతో ఇళ్లకు తిరిగి వెళ్లేలా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని పేర్కొన్న మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించేందుకు పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పోలీసు, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఐ అండ్ పీఆర్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కొండా సురేఖ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆషాఢ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అలాగే జగదాంబికా మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఉమ్మడి విజయమిది. జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు, స్థానిక స్వచ్ఛంద సంస్థల ఉమ్మడి ఆర్థిక, సాంకేతిక సహకారంతో వారు తమ పొలాల చుట్టూ ఈ సౌరకంచెలను ఏర్పాటు చేసుకున్నారు. జిల్లాలోని తుర్కపల్లి, భువనగిరి మండలాల్లో కోతులు, అడవి పందుల దాడితో రైతులు నిస్సహాయ స్థితిలో ఉన్న తరుణంలో పిలుపు అనే స్వచ్ఛంద సంస్థ ఈ సమస్య పరిష్కారానికి నడుం బిగించింది. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న దుస్థితిని సవివరంగా నాబార్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సానుకూలంగా స్పందించిన నాబార్డు అధికారులు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చారు. ప్రాథమికంగా ప్రయోగాత్మక దశలో నలుగురు రైతులను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. ఒక ఎకరా భూమి చుట్టూ సౌరవిద్యుత్ కంచె ఏర్పాటు చేయడానికి మొత్తం రూ.30 వేలు ఖర్చు కాగా.. అందులో రూ.19 వేల మొత్తాన్ని నాబార్డు గ్రాంటుగా అందించింది. మిగిలిన రూ.11 వేల మొత్తాన్ని రైతులు తమ వాటా కింద భరించారు. రైతులకు కేవలం నిధులు ఇవ్వడమే కాకుండా సోలార్ ప్యానెల్, బ్యాటరీ, ప్రత్యేక తీగలను కొనుగోలు చేసి ఇచ్చి వాటిని ఎలా నిర్వహించాలో శిక్షణ కూడా ఇచ్చారు. మొదటి విడత ప్రయోగం విజయవంతం కావడంతో..



ఆర్డీఎస్ఎస్, ఏఐడీ వంటి ఇతర స్వచ్ఛంద సంస్థలు దాతల సహాయంతో ముందుకు వచ్చాయి. వీటి సహకారంతో మరో 26 మంది రైతులు తమ పొలాలకు సౌరకంచెలను నిర్మించుకున్నారు. దీంతో మొత్తం లబ్ధిదారుల సంఖ్య 30కి చేరింది. గత యాసంగి సీజన్‌లో ఈ కంచెల రక్షణలో రైతులు ధైర్యంగా కూరగాయలు, మొక్కజొన్న పంటలను సాగు చేశారు. గత ఏడాది వన్యప్రాణుల దాడితో దెబ్బతిన్న అదే పొలాలు, ఈ ఏడాది పచ్చని పంటలతో, ఆశించిన ఫలసాయంతో కళకళలాడుతున్నాయి. తాము పండించిన పంట ఒక్క గింజ కూడా వృథా కాకుండా పూర్తిగా చేతికి దక్కుతోందని చుట్టుపక్కల గ్రామాల రైతులు సైతం తమ పొలాలకు వచ్చి ఈ సోలార్ కంచె పనితీరును ఆశ్చర్యంగా చూసి వెళ్తున్నారని కర్షలగడ్డ తండాకు చెందిన మహిళారైతు గుగులోతు శోభ ఆనందం వ్యక్తం చేశారుతెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం వన్యప్రాణుల సమస్య తీవ్రంగా ఉంది. కోతులు, అడవి పందులు వంటి జంతువుల కారణంగా రాష్ట్రంలో ఏటా దాదాపు 5 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలకు భారీ నష్టం వాటిల్లుతోందని అంచనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా మొక్కజొన్న, శనగ, వేరుసెనగ, చెరకు, జొన్న, సోయాబీన్, పొద్దుతిరుగుడు, కందులు, పెసలు, రకరకాల కూరగాయల తోటలు, పండ్ల తోటలు ఈ జంతువుల దాడికి తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. కేవలం పంటల నష్టమే కాకుండా.. పంటలను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తున్న రైతులపై ఇవి గుంపులుగా దాడులు చేస్తున్నాయి. ఈ తరహా దాడుల వల్ల గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో 40 మందికి పైగా రైతులు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ సౌర విద్యుత్ కంచె సాంకేతికత అత్యంత సురక్షితమైనది. పొలం చుట్టూ అమర్చిన తీగలను కోతులు, అడవి పందులు తాకగానే తక్కువ తీవ్రత కలిగిన విద్యుత్ షాక్ తగిలి అవి దూరంగా పారిపోతాయి. అదే సమయంలో పొలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అలారం మోగటం వల్ల జంతువులు భయపడి ఆ పరిసరాల్లోకి రావడానికే సాహసించడం లేదు. ఈ వ్యవస్థలు పగటితో పాటు రాత్రి వేళల్లోనూ సమర్థవంతంగా పనిచేస్తాయి. అన్నింటికంటే ముఖ్యంగా.. ఈ కంచెల ద్వారా వన్యప్రాణులకు ఎలాంటి ప్రాణహాని జరగదు, కేవలం అవి భయపడి దూరంగా వెళ్తాయి. గతంలో రాత్రంతా నిద్ర లేకుండా కాపలా కాసే రైతులు ఇప్పుడు కంటినిండా నిద్రపోతున్నారు. ఈ విధానం రైతులకు ఎంతో లాభదాయకంగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఒక ప్రత్యేక సోలార్ ఫెన్సింగ్ పాలసీని తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

## వడివడిగా మూసి ప్రక్షాళన అడుగులు

ముస్తాబు చేయనున్నారు. ఈ మెగా ప్రాజెక్టుకు అవసరమయ్యే భారీ ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. మొత్తం రూ.7,345.12 కోట్ల అంచనా వ్యయంలో సింహభాగాన్ని అంతర్జాతీయ సంస్థల నుంచి సేకరిస్తోంది. దీని కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ.4,500 కోట్ల భారీ రుణాన్ని తీసుకోనున్నారు. ఈ మేరకు సంప్రదింపులు తుది దశకు చేరాయి. ఇక మిగిలిన రూ.2,845.12 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ నుంచి గ్రాంట్ రూపంలో స్వయంగా భరించనుంది. ఈ నిధుల సమీకరణతో ప్రాజెక్టుకు ఎలాంటి ఆర్థిక అడ్డంకులు లేకుండా పనులు సాఫీగా సాగడానికి మార్గం సుగమమైంది. ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత, వేగం పెంచేందుకు గాను ఈ పనులను పూర్తిగా ఈపీసీ మోడ్‌లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం వల్ల కాంట్రాక్ట్ పొందిన సంస్థే డిజైనింగ్, మెటీరియల్ సేకరణ, నిర్మాణ బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీతో పాటు అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం సంయుక్తంగా ఈ పనుల టెండర్లు, తదుపరి చర్యలను పర్యవేక్షించనున్నాయి. రాబోయే రోజుల్లో మూసీ నది సరికొత్త రూపురేఖలతో హైదరాబాద్‌కే ప్రధాన ఆకర్షణగా నిలవబోతోంది.

## కవిత టార్గెట్ కేటీఆర్...

ఫైర్ అయ్యారు. "సభ్యత మరిచి తిడితే ఊరుకునేందుకు ఇది ఆంధ్రా కాదు, కాళ్లు విరగ్గొట్టి చేతుల్లో పెడతాం బిడ్డా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. మరోవైపు ఫినిక్స్ సంస్థకు రూ. 80 వేల కోట్ల విలువైన భూములను కట్టబెట్టారని, అటవీ శాఖ పెట్టిన కేసులను కూడా పక్కనబెట్టేశారని ఆరోపించారు. అవినీతి విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కిటికీలు తెరిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులు తెరిచిందని విమర్శించారు. కేవలం సీఎంపై కోపంతోనే కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయడం లేదని, చిన్న రాళ్ల కట్ట కడితే నీటిని వాడుకోవచ్చని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చిన్న కాంట్రాక్టర్లు, స్కూల్ యాజమాన్యాలు ఎంతో త్యాగం చేశాయని, తాను బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కూడా కార్మికులు, ఉద్యమకారుల పక్షాన నిలబడి కొట్లాడానని కవిత గుర్తు చేసుకున్నారు. కానీ వారికి అక్కడ అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పనంగా అప్పగించిన భూములన్నింటిపై ఖచ్చితంగా రివ్యూ జరిపి, అవినీతి సొమ్మును కక్కిస్తామని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 20వ తేదీ నుంచి నిరవధిక దీక్షకు దిగుతున్నట్లు ప్రకటించి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజా అజెండా లేదని తేల్చి చెప్పారు.

## చర్లపల్లి జైలు నుంచి బండి భగీరథ్ విడుదల

**నిన్న బెయిల్ మంజూరు చేసిన తెలంగాణ హైకోర్టు**

**న్యాయపరమైన ప్రక్రియలు పూర్తి చేసి నేడు విడుదల**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ సహా కుటుంబ సభ్యులు స్వాగతం**

**సాక్షులు ప్రభావితం చేయొద్దని కోర్టు షరతు**



పోక్సో కేసులో తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో బండి భగీరథ్ చర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి శుక్రవారం మధ్యాహ్నం విడుదలయ్యారు. హైకోర్టు ఉత్తర్వుల కాపీలు జైలు అధికారులకు అందిన అనంతరం అన్ని న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేసి ఆయన్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జైలు వద్దకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు, సన్నిహితులు చేరుకుని భగీరథ్‌కు స్వాగతం పలికారు. బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు పలు కీలక షరతులు విధించింది. దర్యాప్తు అధికారులకు పూర్తిగా సహకరించాలని, సాక్షులను లేదా ఫిర్యాదుదారులను ఎలాంటి ప్రభావానికి గురిచేయరాదని స్పష్టం చేసింది. అలాగే విచారణకు అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

# 'అన్న రాజ్యం' కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చూపిస్తా: కవిత

**తమ ప్రభుత్వం వస్తే రైతును రాజును చేస్తానన్న కవిత**

**పాంచజన్యం అనే నినాదంతో ముందుకు సాగుతామని వెల్లడి**

**గిరిజనుల హక్కుల సాధన కోసమే పార్టీ పెట్టానన్న కవిత**

తెలంగాణ రక్షణ సేన ఎన్నికల్లో విజయం సాధిస్తే 'అన్న రాజ్యం' కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో రుచి చూపిస్తానని ఆ పార్టీ అధ్యక్షురాలు కవిత అన్నారు. రైతును నిజమైన రాజును చేస్తానని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే ప్రతి ప్రభుత్వ ఆఫీసులో రైతులకు ప్రత్యేక గౌరవ కుర్చీలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళల కోసం ఒక వినూత్న ఆలోచన చేశామని... త్వరలోనే దాని వివరాలు ప్రకటిస్తానని చెప్పారు. 'పాంచజన్యం' అనే నినాదంతో మార్పు కోసం ముందుకు సాగుతామని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని కొత్త గంగారం తదితర ఆదివాసి గ్రామాల్లో పర్యటించిన కవిత, స్థానికుల జీవన విధానాన్ని, సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వెనకబడిన గిరిజనుల హక్కుల సాధన కోసమే తాను తెలంగాణ రక్షణ సేనను స్థాపించానని, ఇక్కడికి వచ్చింది రాజకీయాల కోసం కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమేనని స్పష్టం చేశారు.



1950 రికార్డుల్లో నాయకపోడు తెగ పేరు లేకపోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల హక్కుల సాధనకై అవసరమైతే ఢిల్లీ వేదికగా పోరాడతామన్నారు. కార్పొరేట్ శక్తుల వేల కోట్ల అప్పులు మాఫీ చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం... ఆదివాసి బిడ్డలు బైక్ కొందామన్నా బ్యాంక్ లోన్లు ఎందుకు ఇవ్వడం లేదని కవిత నిలదీశారు. విదేశాల తరహాలోనే ఇక్కడి గిరిజనులకు కూడా రూ.2 లక్షల నుండి రూ.2 కోట్ల వరకు సులభంగా లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని ఆరోపించిన ఆమె, ఆదివాసి పిల్లలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించడం వారి ప్రాథమిక హక్కు అని గుర్తుచేశారు. ఏది సాధించాలన్నా ముందు ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని... అందరి సహకారం తనకు కావాలని కోరారు.



# తెలుగు వర్సిటీలో గిరిజన మ్యూజియం రగడ: కొనసాగుతున్న విద్యార్థుల నిరసన

**గిరిజన మ్యూజియం ఏర్పాటు ప్రతిపాదనపై తెలుగు వర్సిటీలో ఆందోళనలు**

**వర్సిటీ గ్రౌండ్ ఫ్లోర్‌ను ప్రైవేట్ ట్రస్ట్‌కు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థులు**

**ఈ నిర్ణయంతో 650 మంది విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని ఆవేదన**

హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకుల నిరసనలు కొనసాగుతున్నాయి. వర్సిటీ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌ను 'ఆది ధ్వని' ట్రస్ట్‌కు గిరిజన కళల మ్యూజియం, పరిశోధన కేంద్రం ఏర్పాటు నిమిత్తం కేటాయించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళనలు శుక్రవారం నాటికి పదో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ప్రస్తుతం కింది అంతస్తులో విద్యాభ్యాసం చేస్తున్న సుమారు 650 మంది విద్యార్థుల తరగతులకు తీవ్ర అంతరాయం కలుగుతుందని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము గిరిజన సంస్కృతి పరిరక్షణకు వ్యతిరేకం కాదని, అయితే ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయం అవసరాలను పక్కనబెట్టి ప్రైవేట్ ట్రస్ట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని వారు స్పష్టం చేశారు. "ప్రస్తుతం 650 మంది విద్యార్థులు చదువుకుంటున్న తరగతి గదులనే ఖాళీ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది" అని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.ఏ. శ్రీనివాసన్ పేర్కొన్నారు. బాచుపల్లిలో నూతన ప్రాంగణం ప్రారంభమైనప్పటికీ, అక్కడ ఆడిటోరియం, సెమినార్ హాళ్లు వంటి కీలక వసతులు లేకపోవడంతో నాంపల్లి ప్రాంగణంలోనే పలు విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివాదాస్పదంగా మారిన కింది అంతస్తులో తరగతి గదులతో పాటు, వైస్-ఛాన్సలర్ కార్యాలయం, ఆడిటోరియం, చిత్రవాణి స్టూడియో కూడా ఉన్నాయి. రిటైర్డ్ ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు నేతృత్వంలోని 'ఆది ధ్వని' ట్రస్ట్, విద్యార్థులకు గిరిజన కళలపై అవగాహన కల్పించేందుకు మ్యూజియం ఏర్పాటు చేయాలని సంకల్పించింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనూ ఇలాంటి ప్రతిపాదనే రాగా, అక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో మ్యూజియం ఏర్పాటు కోసం సచివాలయం సమీపంలోని బూర్గుల రామకృష్ణారావు భవన్ లేదా పబ్లిక్ గార్డెన్స్‌లోని లలిత కళా తోరణం వంటి ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించాలని అధ్యాపక బృందం సూచిస్తోంది.

# హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం: మహేశ్‌గౌడ్

**పదేళ్లు అధికారంలో ఉన్న హరీశ్ కుంగిపోయే ప్రాజెక్టులు కట్టారన్న మహేశ్ గౌడ్**

**ఇప్పుడు ప్రభుత్వానికి గడువులు విధించడం హాస్యాస్పదమని వ్యాఖ్య**

**ఈటల బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా ఉందని ఎద్దేవా**

హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రతిపక్షాలపై విమర్శల జడివాన కురిపించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి కుంగిపోయే ప్రాజెక్టులు కట్టిన మీరు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి గడువులు విధించడం హాస్యాస్పదమని మహేశ్ గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మార్క్ అభివృద్ధి చూసి ఆయనకు మిట్టమధ్యాహ్నమే చుక్కలు కనిపిస్తున్నాయన్నారు. హరీశ్ రావు ఒకవేళ కాంగ్రెస్‌లోకి వస్తానంటే... తమ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో (పీఏసీ) చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ ఖాతాలో రూ.1,400 కోట్లు ఎలా జమ అయ్యాయో చెప్పాలని నిలదీశారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉండి నీళ్ల దోపిడీని ప్రశ్నించని ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్... ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా కనిపిస్తోందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ హామీ ఏమైందని ప్రశ్నించారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ అందరికీ ఒకటేనని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. కడియం శ్రీహరి, కొండా సురేఖ వివాదాలపై సచిన్ సావంత్, జగ్గారెడ్డిలతో కూడిన కమిటీ నివేదిక



ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రతినిధులతో చర్చించి ఈ నెల 15న కొలిక్కి తెస్తామని కీలక అప్‌డేట్ ఇచ్చారు.

# "ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దు...

**ఎస్ ఐ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి**

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ జులై 10(వాయిస్ టుడే): కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు - డివిజన్ ద్వారకా నగర్ ఫేస్ 2 నిర్వహించిన "ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమానికి" బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఏ, స్థానిక పౌరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దని ఎస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) అనే కార్యక్రమం ప్రతి 20 ఏళ్లకు ఒకసారి జరిగే కార్యక్రమమని, కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో విడుదలవారీగా చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది.

వివిధ రాష్ట్రాల నుంచి ఎక్కడికి వచ్చి స్థిరపడ్డవారు అనేకమంది ఉన్నారు కనుక అధికారుల సూచనలకు తమ వివరాలను నమోదు చేయించుకుని ఓటు హక్కును పొందాలన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన తెచ్చుకోవాలని, ముఖ్యంగా బిఎల్ఓ, బిఎల్ఏ లు సమగ్ర అవగాహన పెంపొందించుకొని ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు జరగకుండా ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పిస్తూ ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో 2002 సంవత్సర జాబితాను ప్రామాణికంగా తీసుకుంటున్నారు కనుక 2002 సంవత్సరంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, మీ ఓటు హక్కు ఎక్కడ ఉంది అనేది పూర్తి వివరాలు బిఎల్ఓ, బిఎల్ఏ లకు తెలియజేయడం ద్వారా సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనలో అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో కూడా ఉండడం ఎంతో ఉపయోగకరమని, ఆన్లైన్లో కూడా ఉండడం వల్ల ప్రజలు స్వచ్ఛందంగా ఎస్ఐఆర్ ను ఆన్లైన్ ప్రక్రియలో కూడా పూర్తి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డీసీ వెంకట రాములు, డీఈ అనురాగ్ మహాదేవ్, సూపరిండెంట్ బాలకృష్ణ, బిఎల్ఏ, బిఎల్ఓలు, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, తెలంగాణ సాయి, బోయిని మహేష్, ప్రసాద్, శివ నాయక్, రాములు గౌడ్, సంగమేష్, ద్వారక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ చౌదరి, రాంచంద్రు ముదిరాజ్, ఉమా మహేష్, శ్రీధర్, ఆనంద్ రెడ్డి, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘట్‌కేసర్ గురుకుల కళాశాల సందర్శించిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**అధికారులతో చర్చ త్వరలోనే నియామకాలు చేపడతామని హామీ**

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్, జులై 10 : మల్కాజ్గిరి కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఘట్‌కేసర్ గురుకుల కళాశాలను మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ఈరోజు సందర్శించారు. కళాశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, ప్రిన్సిపాల్‌తో పాటు ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,మాజీ చైర్‌పర్సన్ మల్లి పావని జంగయ్య యాదవ్ తో సమావేశమై కళాశాల పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, ఘట్‌కేసర్ గురుకుల కళాశాల నూతన భవన నిర్మాణం కోసం తాను నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి నిధిగా రూ.1.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కళాశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ప్రిన్సిపాల్, మాజీ చైర్‌పర్సన్ పావని తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడగా, అతి త్వరలోనే అవసరమైన ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ చేపడతామని అధికారులు హామీ ఇచ్చినట్లు వజ్రెష్ యాదవ్ వెల్లడించారు. ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యా రంగ అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యను చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యాశాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## మై విల్లాస్‌లో ఏరోబిన్స్‌ను ప్రారంభించిన కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జులై 10 : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ శానిటేషన్ రఘు ప్రసాద్, ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ తో కలిసి మై విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన ఏరోబిన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఏరోబిన్స్ ద్వారా తడి వ్యర్థాలను 45 నుండి 50 రోజుల వ్యవధిలో సేంద్రీయ ఎరువుగా (కంపోస్ట్) మార్చవచ్చని తెలిపారు. ప్రతి ఏరోబిన్ సామర్థ్యం 400 లీటర్లు ఉండి, గృహాల నుంచి వెలువడే తడి చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, స్వచ్ఛమైన పరిసరాల సాధనలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు గేటెడ్ కమ్యూనిటీలలో విస్తృతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాహ్నవి శశాంక్, అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ మరిము మై విల్లాస్ నివాసితులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతన డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత



కుత్బుల్లాపూర్ జులై 10(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి నూతనంగా నియమితులైన డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులకు మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి గార్లు పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హన్మంతన్నమాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , డీసీసీ మహిళ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, పార్టీ నాయకులు, డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి దామోదర్ రాజనర్సింహని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ) :- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో బస్తీ దవాఖానల ఏర్పాటు కోసం వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ దవాఖానల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు, అవసరమైన మందులు సకాలంలో అందించడంతో పాటు ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని ఎమ్మెల్యే వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

కుత్బుల్లాపూర్ జులై 10(వాయిస్ టుడే ): ఇటీవల వరంగల్ కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శంభీపూర్ లోని నివాసంలో వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా నియమితులైన ఎంపీ వద్దిరాజుకు కేటీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్, జూలై 10 (వాయిస్ టుడే): రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా నియమితులైన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.టి. రామారావు (కేటీఆర్) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం నానక్‌రామ్‌గూడలోని కేటీఆర్ నివాసంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిసి, తనను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా నియమించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్, రవిచంద్రకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజ్యసభలో పార్టీ తరపున సమర్థవంతంగా ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ స్వరాన్ని బలంగా వినిపించాలని ఆకాంక్షించారు. ఈ భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పార్లమెంట్‌లో పార్టీ వ్యూహం, ప్రజా సమస్యలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



## జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ నేత సతీష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్

ఎల్బీనగర్ జూన్ 10 (వాయిస్ టుడే ): తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ చెవ్వ సతీష్ కుమార్ పార్థివదేహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నివాళులర్పించారు. చెవ్వ సతీష్ గురువారం పరమాపదించిన విషయం తెలిసిందే. సైదాబాద్ లోని వారి నివాసానికి వెళ్లిన మధుయాష్కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనతో సతీష్ కి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సానుభూతిని తెలియజేశారు. జలమండలి ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి సతీష్ చేసిన కృషి మరువలేనిదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ నేతలు అల్లి శ్రావణ్ కుమార్ , రాఘువేందర్ రాజు, కాంగ్రెస్ నాయకులు దేరంగుల కృష్ణ , నోముల రవీందర్ గౌడ్ , కొండోజు శ్రీనివాస్ ,విద్యా రెడ్డి , జక్కా సందీప్ , నర్సింహా సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.




## రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

**రేవంత్ రెడ్డి పాలించడం చేతకాకపోతే పదవి నుంచి తప్పుకోవాలి**

**రెండేళ్లు పూర్తవుతున్నా విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం సిగ్గుచేటు**

**యంగ్ ఇండియా 'ఇంటర్నేషనల్ స్కూల్స్' పేరుతో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు ఆపాలి**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జులై 10 : రాష్ట్రంలో విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఎఐడీఎస్ఓ, ఎఐఎఫ్‌డీఎస్, ఎఐఎస్బీ, ఎఐపీఎస్‌యూ సంఘాల పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొనీ విజయవంతం చేశారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తెలిపారు.

## అభివృద్ధి పనులపై మంత్రి శ్రీధర్ బాబు కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జులై 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు వారి నివాసంలో కలిసి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం మరియు కొంపల్లి సర్కిళ్లలో రూ.13 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,కమ్యూనిటీ హాల్లో నిర్మాణం,ఇతర మౌలిక సదుపాయాల కల్పన సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికను మంత్రి అందజేశారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నివేదికను పరిశీలించి సానుకూలంగా స్పందించారు. అలాగే, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను స్థానిక సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన పంపిస్తూ, వీలైనంత త్వరగా ప్రతిపాదిత పనులను మంజూరు చేసి ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 11 జూలై 2026

# ఉప్పల్‌ల్లో తాగునీటి సమస్యపై హెచ్‌ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఈ డి పంకజను కలిసి వినతి పత్రం అందజేసిన పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం రోజు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ని కలిసి వినతిపత్రం అందజేశారు.

**ప్రధానంగా లేవనెత్తిన సమస్యలు**

చిలకనగర్ మహిళా భవన్ బొడ్రాయి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అవుట్ లైన్ వెంటనే పునరుద్ధరించాలి.బీరప్ప గడ్డ డివిజన్ శ్రీనగర్ – వాటర్ పొల్యూషన్ సమస్య, కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు.ఉప్పల్ డివిజన్ శ్రీరమణ పురం ,మల్లికార్జున నగర్,అమృత కాలనీ లక్ష్మీనారాయణ కాలనీ,చర్చి కాలనీ లో – తాగునీటి పైపు లైన్లు మరియు కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలి.

మల్లాపూర్ వార్డులి ఓల్డ్ మల్లాపూర్ గ్రామం, బీరప్ప గడ్డ చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త యు జి డి లైన్లు వేయడం.

1ఓల్డ్ మల్లాపూర్ గ్రామం, బీరప్ప గడ్డలి మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త తాగునీటి లైన్లు వేయడం.

2. ఓల్డ్ మల్లాపూర్ గ్రామం, ఎస్సీ కాలనీలో గాంధీ విగ్రహం నుండి కృష్ణ యాదవ్ ఇంటి వరకు కొత్త యు జి డి లైన్లు వేయడం.

3.మల్లాపూర్ గ్రామం, నరసింహ నగర్ కాలనీ, సాయి టవర్స్ వెనుక భాగం నుండి శ్రీనివాస్ క్లినిక్ లైన్ వరకు కొత్త యు జి డి లైన్లు వేయడం.

4. మల్లాపూర్ గ్రామం, బి ఎన్ లతలి నుండి నరసింహ నగర్ కాలనీలి వరకు కొత్త యు జి డి లైన్లు వేయడం.

హెచ్ బి కాలనీ వార్డ్

5??. హెచ్ బి కాలనీ వార్డ్, రాజీవ్ నగర్, ఎన్ ఎఫ్ సి గోడ పక్క లైన్లలోలి తాగునీటి పైప్ లైన్లు వేయడం.

1. హెచ్ బి కాలనీ వార్డ్, ఇంద్ర నగర్ కాలనీలి లో మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త యు జి డి లైన్లు వేయడం.

2. హెచ్ బి కాలనీ వార్డ్, బక్షిగూడ కమ్యూనిటీ హాల్‌లి మరియు దాని పరిధిలోని అన్ని లైన్లలో కొత్త యు జి డి లైన్లు వేయడం.

3. హెచ్ బి కాలనీ వార్డ్, మంగాపురం కాలనీలి లో మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త యుజిడి లైన్లు వేయడం.

ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రజలు నీళ్ల లేక, కలుషిత నీళ్లు తాగి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి. టెండర్ పూర్తయిన చోట పనులు వేగవంతం చేయాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గుండాల మండల పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### :- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా.. వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పి ఏ సి ఎస్ ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుండాల మండల పీఏసీఎస్ చైర్మన్‌గా అండెం సంజీవ రెడ్డి తమ పాలకవర్గ సభ్యులతో కలిసి బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలని అన్నారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, ఇతర సహకార సేవలను అందించడంలో పీఏసీఎస్ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.నూతన పాలకవర్గం రైతుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసి, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సహకార శాఖ అధికారులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పి ఏ సి ఎస్ ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల పీఏసీఎస్ చైర్మన్‌గా చీర శ్రీశైలం గారితో పాటు నూతన పాలకమండలి సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతుల అభివృద్ధికి వెన్నెముకలాంటివని అన్నారు. రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలను సకాలంలో అందించడంలో పీఏసీఎస్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.నూతన పాలకవర్గం రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేయాలని, ప్రతి రైతుకు సహకార సంఘం ద్వారా అందే సేవలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ బస్సులు వద్దు - డీజిల్ బస్సులు ముద్దు

### టిజిఎస్ ఆర్టీసి జెఎసి...

సికింద్రాబాద్, జూలై 10 (వాయిస్ టుడే ప్రతినిధి): కాలుష్య నివారణ పేరుతో ఆర్టీసిలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టారని, ఈ మధ్య కాలంలో జెబిఎం, ఒలెక్ట్రా బస్సులు అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ సంభవించి దగ్ధం అవుతుండడంతో అటు ప్రజలు, ఇటు ఆర్టీసి సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్నారని,అలాకాకుండా డీజిల్ బస్సుల వల్ల ప్రయాణికులకు భద్రత ఉంటుందని, ఆర్టీసీ యాజమాన్యం వెంటనే డీజిల్ బస్సులను కొని నడిపించాలని టీజిఎస్ ఆర్టిసి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, బి. యాదగిరి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎలక్ట్రిక్ బస్సులను రిపేర్ చేయుట కొరకు ఆయా కంపెనీలకు తరలించటం వలన బస్సులు తగ్గిపోయి డిపోలలో పని చేస్తున్న కండక్టర్లకు డ్యూటీలు లేకపోవడంతో నిత్యం లీవులు వేయడం, మరికొంతమందిని ఇతర డిపోలకు బదిలీ చేయడం పట్ల కార్మికులు తీవ్ర అభద్రతా భావంతో ఉన్నారని వివరించారు. ఆర్టీసి సంస్థ మొదలైనప్పటి నుండి డీజిల్ బస్సులనే ఉపయోగిస్తున్నారని, ఇవి ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా పని చేస్తున్నాయని, వీటివల్ల ప్రయాణీకులకు భద్రత కల్పించటం తో పాటు వారిని క్షేమంగా, సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చుటకు డీజిల్ బస్సులే ఉత్తమమని టిజిఎస్ ఆర్టీసి జెఎసి భావిస్తోందన్నారు. కావున ఆర్టీసి యాజమాన్యం తక్షణమే ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సుల స్థానంలో డీజిల్ బస్సులను కొని నడిపించాలని జెఎసి డిమాండ్ చేసింది.



## జూలై 15 నుంచి ఉద్యోగుల ఈ హెచ్ ఎస్ హెల్త్ కార్డుల అమలు

### త్వరలో సీఎం చేతుల మీదుగా హెల్త్ కార్డుల పంపిణీ

### 943 ఆసుపత్రుల్లో క్యాష్‌లెస్ వైద్యం

సికింద్రాబాద్, జూలై 10 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) కింద నూతన హెల్త్ కార్డులను జూలై 15 నుంచి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఐఏఎస్ అధ్యక్షతన నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన, నగదు రహిత వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా రూపొందించిన ఈ పథకంలో భాగంగా, త్వరలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హెల్త్ కార్డులను అధికారికంగా పంపిణీ చేయనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. అమలుకు సంబంధించిన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. నూతన హెల్త్ కార్డులకు క్యూఆర్ కోడ్‌ను జోడించడంతో పాటు, వాటిని మొబైల్ ఫోన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించనున్నారు. అన్ని వివరాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా ఈహెచ్సిటి యాప్‌ను రూపొందించనున్నారు. చికిత్సలకు సిజిహెచ్ఎస్ రేట్లు వర్తింపజేయనున్నట్లు అధికారులు తెలిపారు. నాలుగు రోజుల్లో నూతన ఈహెచ్ఎస్ మార్గదర్శకాలపై ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) జారీ చేయనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 943 గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో హెల్త్ కార్డుల ద్వారా నగదు రహిత వైద్య సేవలు అందుబాటులో ఉండగా, మొత్తం 2,594 వైద్య ప్రొసీజర్లు ఈ పథకం పరిధిలోకి రానున్నాయి. కొత్త మార్గదర్శకాలపై చర్చించేందుకు ఈ నెల 13న సీఈవో తో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వ్యయంతో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి.ఎం.డి. ఎక్కా, క్రిస్టినా చోంగ్తూ, సిక్తా పట్నాయక్, హనుమంత్ కొండిబా, శికా గోయల్, పాపిరెడ్డి, వాణి తదితర ఉన్నతాధికారులతో పాటు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, దామోదర్ రెడ్డి, చావా రవి, శ్రీనివాసరెడ్డి, వంగా రవీందర్ రెడ్డి, సదానంద గౌడ్, సైదులు, దాస్య నాయక్, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు వెంకటరెడ్డి, కృష్ణమూర్తి, ఉమాదేవి, బి. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లిలో 7 చెట్లను విజయవంతంగా మార్పిడి

### ట్రాఫిక్ సౌలభ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం..


### శాస్త్రీయ పద్ధతిలో మార్పిడి చేసిన చెట్ల సంఖ్య 41కు చేరిక..



సికింద్రాబాద్, జూలై 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం, జంక్షన్ అభివృద్ధి పనుల్లో భాగంగా బోయిన్‌పల్లి ఆర్మీ గేట్ ఎదురుగా వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉన్న ఏడు చెట్లను శాస్త్రీయ పద్ధతిలో విజయవంతంగా మార్పిడి చేశారు. ఈ కార్యక్రమంతో తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు శాస్త్రీయ విధానంలో మార్పిడి చేసిన చెట్ల మొత్తం సంఖ్య 41కు చేరుకుంది. బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్స్ నుంచి పోస్టాఫీస్ మీదుగా సేఫ్ ఎక్స్‌ప్రెస్ వైపు వెళ్లే మార్గంలో ఉన్న చెట్లు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ), ఆర్మీ అధికారులతో సమన్వయం చేసి ప్రత్యేక చర్యలు చేపట్టారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి. సుమతి, ట్రాఫిక్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, పర్యవేక్షణలో, అవసరమైన అన్ని అనుమతులు పొందిన అనంతరం ఆ ఏడు చెట్లను ఆర్మీ ప్రాంగణంలోకి శాస్త్రీయ పద్ధతిలో సురక్షితంగా మార్పిడి చేశారు. చెట్లకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు భంగం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ చర్యతో బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్స్ నుంచి సేఫ్ ఎక్స్‌ప్రెస్ వరకు ట్రాఫిక్ రాకపోకలు మరింత సులభతరమవుతాయని, అదే సమయంలో నగర హరిత వాతావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటుగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ పర్యావరణహిత కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన హెచ్‌ఎండీఏ, ఆర్మీ అధికారులు,ఇతర సంబంధిత శాఖల అధికారులకు తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.







# సాయిబాబా కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

## జలమండలి ఈడి పంకజకు అర్జున్ హైట్స్ అపార్ట్మెంట్ నివాసితుల వినతి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి) :- ఉప్పల్ సాయిబాబా కాలనీలో గల అర్జున్ హైట్స్ లో తాగునీరు లేక గత నాలుగు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని అర్జున్ హైట్స్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు హైదరాబాద్ జలమండలి ( హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి )ఈడి ఎస్. పంకజ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ హైట్స్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మండవ శ్రీశైలం మాట్లాడుతూ తమ అపార్ట్మెంట్కు కుళాయి కలెక్షన్ కోసం సుమారు 5 లక్షల రూపాయలు చెల్లించామని, గతంలో మున్సిపల్ జలమండలి అధికారులు తూతూ మంత్రంగా కనెక్షన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ఆనాటి నుంచి నేటి వరకు తాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఒక కుటుంబానికి నెలకు రావలసిన 20000 లీటర్ల తాగునీరు 20 ఫ్యామిలీ లకు సుమారు 4లక్షల లీటరు రావాల్సింది ఉండగా నెలకు 50 వేల నుండి లక్ష లీటర్ల తాగునీరు రావడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని.. ఈ సమస్య వర్షాకాలం, చలికాలంలో సైతం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో వర్షాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న విషయము వాస్తవమే కాబట్టి.. కనీసం మాకు వర్షాకాలం చలికాలంలో సైతం ఇదే పరిస్థితి నెలకొంటుందని, మాకు సపరేటు పైపులైను వేసినప్పటికీని అట్టి పైపులను సంబంధిత జలమండలి అధికారులు సక్రమంగా వేయకపోవడం, జెడ్ ఆకారంలో పైపులను వంకరగా వేయడం.. ప్రస్తుతం ఉన్న పైపులైనుపై ఇతరులకు కనెక్షన్ ఇవ్వడంతో తమకు తాగునీరు తక్కువగా వస్తుందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నూతనంగా పైపులను వేసి తమకు నీటి కొరతను తీర్చాలని ఆయన కోరారు. ఈ విషయమై గతంలో సంబంధిత కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డికి, జీఎం సంతోష్ కుమార్కు, డీజీఎం కు, ఏ ఈ కి పలుమార్లు వినతి పత్రాలు అందజేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జనరల్ సెక్రెటరీ రణధీర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీధర్, కమిటి సభ్యులు సంతోష్, రమణ, విశాల్, కాసెట్టి సుధాకర్, ఈశ్వర్,నవీన్ లు, శ్రీనివాస్, సునీల్, మహిళా సభ్యురాలు మండవ సత్యలక్ష్మి, స్రవంతి, విద్య తదితరులు పాల్గొన్నారు.




# మేడిపల్లి 9వ డివిజన్ అధ్యక్షుడిగా తుంగతుర్తి రవి

## అభినందించిన మేడిపల్లి ప్రెస్ క్లబ్ (టి.యు.డబ్ల్యూ.జె హెచ్ -143)



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జూలై 10 : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నుండి నూతన అధ్యక్షుడిగా తుంగ తుర్తి రవి నియమితులైన సందర్భంగా, మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రవిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవి మాట్లాడుతూ, గత కొంతకాలంగా పాత్రికేయులు తనకు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. తన ఎదుగుద లలో పాత్రికేయుల పాత్ర ఎంతో ఉందని, అందుకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిని అవుతూ నిరంతరం శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భం గా రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ టి.యు.డబ్ల్యూ.జే.హెచ్- 143 సభ్యులు సోమయ్య, నాగభూషణ్ చారి, కిషోర్, నవీన్ కుమార్, రఘు, బ్రహ్మం,మల్లేష్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## చదువుతోనే సమాజంలో మార్పు

### ఘనంగా ఆర్ బీవీఆర్ఆర్ మహిళా కళాశాల స్నాతకోత్సవ వేడుకలు

### మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ బి. సుమతి ఐపిఎస్

హైదరాబాద్, జూలై 10: చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ బి.సుమతి ఐపిఎస్ అన్నారు. రాజ బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల 15వ స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం నారాయణగూడ లోని కళాశాల అడిటోరియంలో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జె. అచ్యుత దేవి అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు సుమతి ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని 2024 -25 విద్యా సంవత్సరానికి చెందిన 302 మంది విద్యార్థినులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినిగా ప్రారంభమైన తన ప్రయాణం నగర పోలీస్ కమీషనర్ స్థాయికి ఎలా చేరుకుందో వివరిస్తూ విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చారు. నాయకత్వ లక్షణాలు, కరుణ, ప్రజలతో అనుబంధం, సేవాభావం వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మహిళా విద్యాభివృద్ధికి ఆర్ బీవీఆర్ఆర్ మహిళా కళాశాల అందిస్తున్న విశిష్ట సేవలను ఆమె ప్రశంసించారు. హ్యూమానిటీస్, సైన్సెస్, కంప్యూటర్స్, కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బంగారు పతకాలు, ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఓయు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె.శశికాంత్, హైదరాబాద్ మహిళా విద్యా సంఘం కార్యదర్శి ప్రొఫెసర్ కె. ముత్యంరెడ్డి, సెక్రెటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ కె.సుదర్శన్ రెడ్డి, కళాశాల పరీక్షల నియంత్రణాధికారి బి. మంజుల, డాక్టర్ ఎం. సుచిత్ర, డాక్టర్ కె.స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కన్వెన్షన్ నుంచి స్వదేశానికి చేరుకున్న డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు




హనుమకొండ, జులై 10: లయన్స్ ఇంటర్నేషనల్ 108వ అంతర్జాతీయ కన్వెన్షన్‌లో పాల్గొని హాంకాంగ్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని, నేడు(శనివారం) స్వదేశానికి చేరుకున్న లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు (పీడీజీ)కి, ఆయనతో పాటు విదేశీ పర్యటనలో పాల్గొన్న 30 మంది లయన్స్ సభ్యులకు మిత్రులు, శ్రేయోభిలాషులు ఘన స్వాగతం పలికారు. కన్వెన్షన్ అనంతరం బృందం హాంకాంగ్‌తో పాటు చైనాలోని మకావ్, షాంఘై, బీజింగ్ నగరాలను సందర్శించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రజల జీవన విధానం, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిశీలించి విలువైన అనుభవాలను సొంతం చేసుకుంది. చైనా దేశంలో మౌలిక వసతులు, రహదారులు, రవాణా వ్యవస్థలు అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చెందాయని, పరిశుభ్రత, పచ్చదనం, క్రమశిక్షణకు అక్కడి ప్రభుత్వం, ప్రజలు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా.., బీజింగ్‌లోని గ్రేట్ వాల్ ఆఫ్ చైనా, థియాన్మెన్ స్క్వేర్, ఒలింపిక్ విలేజ్ తదితర ప్రముఖ ప్రదేశాలను సందర్శించినట్లు తెలిపారు. షాంఘై నుంచి బీజింగ్ వరకు గంటకు 346 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే బుల్లెట్ రైలులో చేసిన ప్రయాణం మరపురాని అనుభూతిని మిగిల్చిందన్నారు. లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు బిర్లా విద్యాసంస్థల చైర్మన్‌గా, టీఆర్ఎస్ హనుమకొండ- వరంగల్ జిల్లాల ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

## ఆర్టీసీ, రవాణా అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ వినతి



హైదరాబాద్, జూలై 10: జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ శుక్రవారం జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ, రవాణా అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు, డిపో మేనేజర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. హుస్నాబాద్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి సునీతాదేవీ లకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం వారు ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్ భవన్ లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మెన్ వై.నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారని, తెలంగాణ లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ పేరుకే 1/3 కానీ జర్నలిస్టుల నుంచి 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు ప్రయాణ చార్జీలు భారమవుతుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా(తెలంగాణ ఎర్త్ వైడ్) ఉచిత ప్రయాణం, ఇతర రాష్ట్రాలకు 1/3 రాయితీ సదుపాయం కల్పించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామారావు, పద్మనాభరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వి. రవికుమార్, నాయకులు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్ ఆధునికీకరణకు శ్రీకారం

### రూ.78.50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సికింద్రాబాద్, జూలై 10 (వాయిస్ టుడే ప్రతినిధి): తార్నాక డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్ ఆధునికీకరణ పనులకు గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతి శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యమకారుల కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం లు శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు, నాగార్జున నగర్ కమిటీ సభ్యులు, కాలనీవాసుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. డిప్యూటీ మేయర్ ప్రత్యేక నిధుల నుంచి రూ.78.50 లక్షల అంచనా వ్యయంతో కమ్యూనిటీ హాల్‌లో బాత్‌రూమ్‌ల పునరుద్ధరణ, వంటగది ఆధునికీకరణ, రెండో అంతస్తు నిర్మాణం, భవన మరమ్మతులు, వృద్ధుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మోతి శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు సామాజిక, సాంస్కృతిక, సామూహిక కార్యక్రమాల నిర్వహణకు అనువైన వేదికగా నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్‌ను అన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత వివాహాలు, సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు హాల్ మరింత ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యమకారుల కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, నగర అభివృద్ధితో పాటు ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతాయని, నిర్ణీత గడువులో నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు బండా చంద్రారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు, నాగార్జున నగర్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ 7 న్యూస్, టీవీ 7 టీ న్యూస్ చానల్స్ ప్రారంభం

### బీసీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి

హైదరాబాద్, జూలై 10: బీసీ రిజర్వేషన్లపై అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని వివిధ పార్టీల, ప్రజా సంఘాల, బీసీ సంఘాల బీసీ నేతలు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నారాయణగూడలో బీసీ 7 న్యూస్, టీవీ 7 టీ న్యూస్ చానల్స్ ను పలువురు ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చానల్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి తంగెళ్లమూడి నందగోపాల్, విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, ఉదయ్ నేత, శివమ్మ, తారకేశ్వరి, రూప, శివకుమార్, ఆంజనేయులు, వేణు, గోవింద్ తదితరులు ప్రసంగించారు. దేశ జనాభాలో 56శాతం బీసీలు ఉన్నప్పటికి సరైన న్యాయం జరగడం లేదని వారు అన్నారు. 78 సంవత్సరాలుగా బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. బీసీలందరూ సంఘటితంగా ఉద్యమించి బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఏకులానికి, మతానికి లేని ఆంక్షలు కేవలం బీసీలకు మాత్రమే ఎందుకు ఉన్నాయని వారు ప్రశ్నించారు. జనాభా దామాషా ప్రకారం... బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## గొడవలు దిగుతూ న్యూసెన్స్ చేస్తున్న వ్యక్తి పైన అబిడ్స్ పోలీసులు కేసు నమోదు



హైదరాబాద్ , జూలై 10: ఇంటి నుండి కారును బయటకు తీస్తుండగా ఎదురు ఇంటిలో లో ఉన్న వ్యక్తి తో తలెత్తిన గొడవ దాడికి దారితీసిన ఘటన శుక్రవారం ఆబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఆబిడ్స్ ఇన్స్పెక్టర్ కే. పరశురాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆబిడ్స్ చిరాగ్ అలీ లేన్ బస్తికి చెందిన కే. సాయి అక్షిత్ రెడ్డి తన తాత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతని డిశ్చార్జ్ చేసి ఇంటికి తీసుకువచ్చేందుకు ఇంట్లో ఉన్న కారును బయటకు తీస్తుండగా ఎదురుగా ఉండే నేతాజీ నగర్ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ అహ్మద్ ముల్ది (19) అలియాస్ నేహాల్, అతని తల్లి యాస్మిన్ నేహాల్ ముల్ది కారుకు అడ్డుగా వచ్చి సాయి అక్షిత్ రెడ్డి పై దాడికి యత్నించారు. అంతటితో ఆగకుండా అసభ్య పదజాలంతో దూషించడంతోపాటు బెదిరింపులకు పాల్పడ్డారు. వెంటనే సాయి అక్షత్ రెడ్డి 100 కు పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆబిడ్స్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గొడవకు దిగిన మహమ్మద్ అబ్దుల్ అహ్మద్ ముల్దీ అదుపులోకి తీసుకొని ఆబిడ్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించడంతో మహమ్మద్ అబ్దుల్ అహ్మద్ పై కేసు నమోదు చేసి న్యాయస్థానానికి తరలించారు. అదేవిధంగా అతని తల్లి యాస్మిన్ నేహాల్ ముల్దీ కూడా స్థానిక బస్తీలో పలువురితో గొడవలకు దిగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని తన దృష్టికి వచ్చిందని ఇన్స్పెక్టర్ కె. పరుశురాం తెలిపారు. ఆమెను పద్ధతి మార్చుకోమని అందరితో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. కాదు, కుదురదు అని అంటే చట్టపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే జైలుకు పంపుతామని ఇన్స్పెక్టర్ ఆమెని హెచ్చరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వాయిస్
హైదరాబాద్
శనివారం 11 జూలై 2026

# కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది

## కాంగ్రెస్ కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది.. ఇక సమరమే

## కరీంనగర్ అబివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు



గంగాధర,జూలై 10(వాయిస్ టుడే): కాంగ్రెస్ సర్కార్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని,ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని, ఆచరణ సాధ్యం కానీ 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజానీకాన్ని దగా చేసిన ఆ పార్టీనీ గద్దె దించే వరకు పోరాటం ఆపేది లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,కరీంనగర్ ఇంచార్జి శాంతి కుమార్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా బిజెపి విస్తృత సాయి సమావేశం గంగాధర మండల కేంద్రంలో జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ముఖ్య అతిథి శాంతి కుమార్ మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే కరీంనగర్ దిశా దశ మారిందని,ముఖచిత్రం మారుతుందని తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కీలక తీర్మానాలను ప్రవేశపెట్టారు.అదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లాకు అందిస్తున్న అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'ఆరు గ్యారంటీలు'అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ ఆరోపించింది. 420 హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ నీ'420 పార్టీగా అభివర్ణించింది. రుణమాఫీలో స్పష్టత లేకపోవడం, రైతు భరోసా జాప్యం,నిరుద్యోగ భృతిని విస్మరించడం,మహిళలకు ఇచ్చిన హామీలపై మాట తప్పడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసింది.జిల్లాలో ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని,కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోద్బలంతోనే సామాన్యుడికి ఇసుక అందకుండా దోపిడీ జరుగుతోందని మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితుల దృశ్య తాగు, నీటి సమస్యపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆయా డిక్లరేషన్లను అటకెక్కించిందని ఘాటుగా విమర్శించారు.ఎస్టి,ఎస్సీ బీసీ సామాజిక వర్గాల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ దొందూ దొందేనని,గత బి.ఆర్.ఎస్ పాలన మాదిరే,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తోందని,ఈ రెండు పార్టీల తీరు ఒక్కటేనని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,మౌలిక సదుపాయాల కల్పన,అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్టను పెంచిన విధానాన్ని సమావేశం కొనియాడింది. కరీంనగర్ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం,కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషి,ప్రత్యేక చొరవతో కరీంనగర్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ముఖ్యంగా జగిత్యాల-కరీంనగర్, కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారులు, సిఆర్ఎఫ్ ఫండ్స్ వినియోగం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీ, అర్బన్ డెవలప్మెంట్ ఫండ్,గ్రామాల్లో ఈజీఎస్ నిధుల ద్వారా మారుతున్న జిల్లా ముఖచిత్రంపై హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని,అదే సమయంలో కేంద్ర పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో జిల్లాను ముందుంచేందుకు కృషి చేస్తామని కరీంనగర్ జిల్లా బీజేపీ శాఖ స్పష్టం చేసింది.బిజెపి జిల్లా శాఖ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ,రాష్ట్ర అధికార ప్రతినిధి,డిప్యూటీ మేయర్ సునీల్ రావు బలపరిచి మాట్లాడారు. అనంతరం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి వ్యవసాయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ తీర్మానాన్ని

మేయర్ కొలగాని శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ బలపరచి మాట్లాడారు.మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా విమర్శించారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషితో కేంద్ర ప్రభుత్వం నిధులు తోనే జరుగుతుందన్నారు.కింది స్థాయిలో నాయకులు కార్యకర్తలు అందరం కష్టపడి పని చేయాలని,రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేస్తూ మాట్లాడారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్,కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,మాజీ ఎంపీపీ,కార్పొరేటర్ వాసాల రమేష్, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,అపేక్షిత రాష్ట్ర,జిల్లా, మండల అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు,వివిధ మోర్చా బాధ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి పేరు తో డబ్బులు డిమాండ్ చేశారంటూ బీజేపీ నాయకుల ఆరోపణ

సిరిసిల్ల, జూలై 10 (వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇంటి మంజూరు పేరు తో ఓ పేద కుటుంబం నుంచి డబ్బులు డిమాండ్ చేశారంటూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ,సిరిసిల్ల లో ఎమ్మెల్యే కేటీఆర్ అనుచరుల తీరు మితిమీరిందని విమర్శించారు. ప్రతి ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవడం టీఆర్ఎస్ నాయకులకు ఆనవాయితీగా మారిందని ఆరోపించారు.ఇందిరమ్మ ఇంటి కోసం స్థానిక ప్రజాప్రతినిధి ఓ పేద కుటుంబం నుంచి డబ్బులు డిమాండ్ చేశారని, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను అర్ధరాత్రి వారి ఇంటికి వెళ్లి బెదిరించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమం లో బిజెపి టౌన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫారాలు నింపాలి.. డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### వేములవాడ ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

రాజన్న సిరిసిల్ల జిల్లా , జూలై 10 (వాయిస్ టుడే): వేములవాడ ఎన్యూమరేషన్ ఫారాలు నింపాలి. డిజిటలైజేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ )ప్రక్రియ లో భాగంగా వేములవాడ పట్టణం లోని 25 వార్డు లోని 178 పోలింగ్ బూత్, 27 వార్డు 160 పోలింగ్ బూత్ లో ఎన్యూమరేషన్ ఫారాలు బూత్ లెవల్ అధికారి నింపుతుండగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఆన్లైన్ లో 2002 వివరాలు ఎలా తీసుకుంటు న్నారు? యాప్ లో వివరాలు ఎలా నమోదు చేస్తున్నారో ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ)లు ప్రతి రోజూ 100 ఎన్యూమరేషన్ ఫారాలు నింపేలా లక్ష్యం నిర్ణయించుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా, గ్రామాల్లో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, వార్డు ఆఫీసర్లు ఇతర అధికారులు, వాలంటీర్లను నియమించాలని ఆదేశించారు.ఈ శనివారం ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల వివరాలు పక్కాగా నింపాలని, ఆదివారం అన్ని ఫారాలు తీసుకుని డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. ఫారాలు నింపడం, డిజిటలైజేషన్ లో వెనుకబడి ఉన్న బీఎల్ఓలకు సహాయకులను నియమించి.. ప్రక్రియ వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు.పరిశీలనలో డీఆర్ఓ జయశ్రీ, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులను పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల, జులై 10 (వాయిస్ టుడే): మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి యోగ లో రిజర్వ్ కానిస్టేబుల్ దేవారాజ్ గోల్డ్ మెడల్, అర్మ్డ్ రెజిలింగ్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ బ్రాంజ్ మెడల్, పవార్ లిఫ్టింగ్ లో ఆర్మ్డ్ కానిస్టేబుల్ సంతోష్ సిల్వర్ సాధించడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు.అదే విధంగా కరీంనగర్ వేదిక జరిగిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్ లో వివిధ క్యాటగిరీలలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందిని సిరిసిల్ల రూరల్ సి.ఐ నాగేశ్వరరావు, బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్, వీర్నపల్లి ఎస్.ఐ లక్ష్మణ్, వేములవాడ రూరల్ కానిస్టేబుల్ రాజశేఖర్,ఏ ఆర్ కానిస్టేబుళ్ళు హరీష్, కిరణ్ లను జిల్లా పోలీస్ కార్యాలయంలో విజేతలకు పతకాలు అందజేసి అధికారులను,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు.గెలుపోటములు సహజమని,విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలన్నారు.ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమలోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ సిరిసిల్ల రూరల్ నాగేశ్వరరావు, ఆర్.ఐ అడ్మిన్ సురేష్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.




## అలరించిన అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విభావరీ

కరీంనగర్, జూలై 10(వాయిస్ టుడే): విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని,నిరంతరం కృషి చేయడం ద్వారా లక్ష్యాలను సాధించగలుగుతారని మరియు తల్లిదండ్రులకు ఖ్యాతిని తీసుకురాగలరని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విభావరి పేరుతో నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఆరంభం నాటి నుండి అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నదని మరియు విద్యార్థులను ఉత్తమమైన స్థానాలలో స్థిరపరుస్తున్నదని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా కష్టపడాలని మరియు విజయాలను సాధించాలని తెలిపారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అత్యధిక సీట్లు సాధించినదని హర్షం వ్యక్తం చేశారు.2025 26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం చేశారు.ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సమీక్షించుకోవాలని తద్వారా పట్టు సాధించగలుగుతారని చెప్పారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రణాళికలను రూపొందిస్తూ అత్యుత్తమ ఫలితాలను నమోదు చేస్తూ చారిధ్యాత్మక అడుగులు వేస్తున్నదని హర్షం వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులు అమూల్యమైన సహాయ సహకారాలను అందిస్తూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను అగ్రగామిగా నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజారాజ్యం పార్టీలో చేరిన డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ విష్ణుప్రియ



కరీంనగర్,జూలై 10(వాయిస్ టుడే): ప్రముఖ వైద్యులు,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన డా.బండారి రాజ్‌కుమార్ మరియు డా.కృష్ణ ప్రియ జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై,ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో హైదరాబాద్‌లో అధికారికంగా జనసేన తెలంగాణలో చేరారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాజకీయాల్లో మేధావులు,వైద్యులు, యువత ముందుకు రావడం సమాజానికి ఎంతో అవసరం.విలువలతో కూడిన, పారదర్శకమైన పాలన కోసం సేవాభావం ఉన్న ప్రతి ఒక్కరూ రాజకీయాల్లో భాగస్వాములు కావాలి.అలాంటి వ్యక్తులు జనసేనలో చేరడం పార్టీకి బలాన్ని చేకూరుస్తుంది అని పేర్కొన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. డా.బండారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు,నిజాయితీ రాజకీయాలు,ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధత మమ్మల్ని జనసేనలోకి తీసుకొచ్చాయి. తెలంగాణలో పార్టీ విస్తరణతో పాటు యువత,వైద్యులు, మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అని తెలిపారు. డా.కృష్ణ ప్రియ మాట్లాడుతూ మహిళా సాధికారత,ఆరోగ్య రంగ అభివృద్ధి, ప్రజాసేవే మా ప్రధాన లక్ష్యం.జనసేన ఆశయాల సాధన కోసం తెలంగాణలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తాము అని పేర్కొన్నారు.

## అనిల్ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సతీమణి



కరీంనగర్,జూలై 10(వాయిస్ టుడే): పితృ వియోగానికి గురైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు,తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మామిడి అనిల్ కుమార్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి,అంకిత్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ పరామర్శించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ ను ఓదారుస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.అనంతరం ప్రకాశం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ అంతిమయాత్రలో తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండారి రమేష్,మండల,జిల్లా నాయకులు,సింగల్ విండో చైర్మన్లు, సర్పంచులు,పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ కోసం నియోజకవర్గ స్థాయిలో 10 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు

### ఒక్క అర్హుడైన ఓటరు కూడా తొలగిపోకుండా చర్యలు

### వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్, జూలై 10(వాయిస్ టుడే): ఎస్.ఐ.ఆర్ సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా కరీంనగర్ అర్బన్ డీసీసీ ఆధ్వర్యంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 390 పోలింగ్ బూతులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన బూత్ లెవెల్ ఏజెంట్-2 లను, క్షేత్రస్థాయిలో బీఎల్ఏ-2 ల పర్యవేక్షణ కోసం ఇదివరకే ప్రతి డివిజన్లకు ఒక సూపర్వైజర్ ను నియమించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ముగింపు,ఓటర్ల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరించే గడువు దగ్గర పడుతుండడంతో కరీంనగర్ అర్బన్ డీసీసీ ఆధ్వర్యంలో ప్రతి బూత్ స్థాయిలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయడం.తద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో ఓటర్లకు సహాయం చేయడం,అర్హుడైన ఒక్క ఓటరు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాము అన్నారు.ఈ మేరకు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కార్యవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బూత్ లెవెల్ ఏజెంట్లు,సూపర్వైజర్లను అప్రమత్తం చేస్తూ నియోజకవర్గ స్థాయిలో కంకణాల అనిల్ కుమార్, పెంట శేఖర్,గట్టు ప్రశాంత్,బుర్ర రాహుల్,ఇమ్రాన్ గని,మహమ్మద్ ఇమ్రాన్,అసిఫ్,వసీమ్,ఆశిష్ రెడ్డి, కిమ్ ఫహద్ తో కూడిన పదిమంది సభ్యుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సమన్వయ కమిటీ సభ్యులు సూపర్వైజర్లు మరియు బూత్ ఏజెంట్లను సమన్వయం చేస్తూ,బూత్ లెవెల్ ఆఫీసర్లు,ఎన్నికల అధికారుల ద్వారా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు,ఇతర సమస్యలను పరిశీలిస్తూ ఓటర్లకు, ఎన్నికల అధికారులకు మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో ఎస్.ఐ.ఆర్ ను సమర్థవంతంగా నిర్వహించే ఉద్దేశంతో ఈ నియామకాలు చేపట్టామని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు.

# విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే రేవంత్ రెడ్డికి కేసీఆర్ గతే..

## వామపక్ష విద్యార్థి సంఘాలు

కరీంనగర్, జూలై 10(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత,మౌలిక వసతుల లేమి,హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు,స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని వామపక్ష విద్యార్థి సంఘాలు కరీంనగర్ జిల్లా కమిటీలు విమర్శించాయి.తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నేడు నిర్వహించిన కెజీ నుండి పిజి వరకు విద్యా సంస్థల బంద్ విజయవంతం కాగా,తెలంగాణ చౌక్ నుండి బైక్ ర్యాలీతో ప్రభుత్వ విద్యాసంస్థలను బంద్ లో భాగస్వామ్యం చేసేందుకు వెళ్తున్న ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,పిడిఎస్యు, ఏఐఎస్బి,ఏఐఎఫ్డిఎస్ నాయకులను పోలీసుల అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని,విద్యార్థుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాతంత్ర



విద్యార్థి సంఘాలఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయని,ప్రభుత్వ విద్యాసంస్థలను బందులో భాగస్వామ్యం చేయకుండా రేవంత్ రెడ్డి పోలీసులతో అణిచివేసే ప్రయత్నం చేసిన అనేకచోట్ల బందులో భాగస్వామ్యం చేశామని,నియంతల రేవంత్ రెడ్డి హోంశాఖ తన వద్ద పెట్టుకుని, విద్యార్థి ఉద్యమాలను అణచివేయాలని చూస్తే కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డి పడుతుందని,రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని,హాస్టళ్లలో నాణ్యమైన భోజనం,తాగునీరు,వైద్య సదుపాయాలు అందించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, మహిళా విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని,విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని,జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) అమలును నిలిపివేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఈ బంద్ ద్వారా డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, పీడీఎస్యు జిల్లా కార్యదర్శి రామప్రతాప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి అంగడి కుమార్, ఏఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీకాంత్,ఏఐఎస్బి రాష్ట ఉపాధ్యక్షుడు అతీకము రాజశేఖర్,వివిధ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మామిడిపల్లి హేమంత్,నునవాత్ శ్రీనివాస్ నాయక్, రోహిత్ సురేష్,నరేష్ ,అస్లాం పాల్గొన్నారు

# జనగామలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్



## ఆయిల్ పామ్ మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

హుస్నాబాద్, జూలై 10 (వాయిస్ టుడే): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతు సంపత్ ను మంత్రులు అభినందించి సత్కరించారు. తన 8 ఎకరాల భూమిలో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించిన రైతు సంపత్ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. 5 ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఆయిల్ పామ్‌కు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నప్పటికీ ఉత్పత్తి తక్కువగా ఉందని తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌కు సమీపంలోని నర్మేటలో ముఖ్యమంత్రి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో లిలి50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా, ప్రస్తుతం 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు




ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. చిన్న గ్రామాల్లో 100 ఎకరాలకు పైగా, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు జరిగితే వరుసగా రూ.5 లక్షలు, రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందజేస్తామని వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున, రైతులు ఆరుతడి పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగును పెంచాలని సూచించారు. 5 ఎకరాల రైతు కనీసం 3 ఎకరాలు, 10 ఎకరాల రైతు కనీసం 7 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద కూడా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శివయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో కరీంనగర్

## ఉత్తరప్రదేశ్ క్యాబినెట్ మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ ప్రశంసలు

కరీంనగర్, జూలై 10(వాయిస్ టుడే): వ్యక్తిగత పర్యటన నిమిత్తం కరీంనగర్ నగరానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర జల శక్తి శాఖ క్యాబినెట్ మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ ను నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతించారు.అనంతరం సంప్రదాయబద్ధంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి,మేయర్,డిప్యూటీ మేయర్ మధ్య ఆత్మీయ సమావేశం జరిగింది. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలు, స్థానిక సంస్థల పాత్ర,మౌలిక వసతుల విస్తరణ,తాగునీటి నిర్వహణ,స్మార్ట్ సిటీ భావన,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,పట్టణాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల బాధ్యత వంటి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది.ప్రణాళికాబద్ధమైన నగరాభివృద్ధి,ఆధునిక మౌలిక సదుపాయాలు,ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయం. దేశంలోని అభివృద్ధి చెందుతున్న పోటీ నగరాల సరసన నిలిచే సామర్థ్యం కరీంనగర్‌కు ఉంది.నగర



అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు చూపుతున్న నిబద్ధత అభినందనీయం.భవిష్యత్తులో కరీంనగర్ మరింత ఆదర్శ నగరంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు.నగరంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి వ్యక్తం చేసిన మంత్రి గారు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న విధానాన్ని అభినందించారు.ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కరీంనగర్ నగరంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు.ఆధునిక రహదారులు, వరద నివారణ ప్రాజెక్టులు,స్మార్ట్ మౌలిక వసతులు,మల్టీ లెవల్ ట్రాఫిక్ పరిష్కారాలు,ఆధునిక డ్రైనేజీ వ్యవస్థలు,పర్యావరణ హిత కార్యక్రమాలు,ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించే దిశగా నగరంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కరీంనగర్‌ను రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఆదర్శవంతమైన,పోటీ సామర్థ్యం కలిగిన అభివృద్ధి నగరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం.ప్రజలకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం,ఆధునిక రవాణా వ్యవస్థ,సమర్థవంతమైన పౌర సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం.దేశంలోని ప్రముఖ నాయకులు కరీంనగర్ అభివృద్ధిని అభినందించడం నగర ప్రజలందరికీ గర్వకారణం అని అన్నారు.మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ కరీంనగర్ ప్రజలు చూపిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏపీపీ చంద్ర,బిజెపి నాయకులు భారీ జితేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాహిత్య సంస్థల సదస్సులో ఖమ్మంకు అవకాశం



ఖమ్మం, జూలై 10 (వాయిస్ టుడే): ఈ నెల 11,12 తేదీలలో విజయవాడ కె బి ఎన్ కళాశాల లో మూడవ ప్రపంచ తెలుగు రచయిత్రుల మహాసభ లు రెండు రోజుల పాటు కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సభలలో ఖమ్మం వికాస వేదిక సాహిత్య సంస్థ కు అత్యంత ప్రాధాన్యత కల్పించడం విశేషం ఈ సభలకు కార్యనిర్వాహక కమిటీ లో వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ ను కార్యదర్శి గా, కవిసమ్మేళనం సభావేదిక కు కన్వీనర్ గా ఎన్నిక చేయగా సంస్థ జిల్లా కార్యదర్శి తిరునగరి శ్రీనివాస రావు, ఎన్. మధు శ్రీ, యడవల్లి శైలజ, చింతమళ్ళ సునీత, సంస్థ యువత విభాగం అధ్యక్షులు గుడిసె రాజశేఖర్ లు నిర్వహణ భాద్యతలు నిర్వహించడం జరుగుతుంది.ఈ సభలు వర్ధమాన కవులకు, బాలకవులకు విజ్ఞానవంతంగా ఉంటూ, గొప్ప వారిని కలుసుకొని అనుభవాలను పంచుకునే అవకాశం అనుభూతి కలుగుతుంది.

## వ్యక్తిగత దూషణలే సీఎం ఎజెండా
## బచ్చు విజయ్ కుమార్



ఖమ్మం, జూలై 10 ( వాయిస్ టుడే): అభివృద్ధి, ప్రగతి అంశాలను వదిలేసి రోత మాటలు, బూతులు, వ్యక్తిగత దూషణలతో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, పువ్వాడ అజయ్ కుమార్ లపై సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడారని మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ విమర్శించారు. సీఎం పర్యటనతో ఖమ్మం జిల్లాకు కొత్తగా ఒరిగిందేమీ లేదని అన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో సీఎంగా కేసీఆర్ ఖమ్మం జిల్లాకు వచ్చిన ప్రతిసారీ వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు ప్రకటించేవారని, కానీ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనల్లో అభివృద్ధి కంటే రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యమంత్రి పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు.

## నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు : ఎస్ ఐ క్రాంతి కుమార్

### ఇల్లందుకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డాగ్‌తో విస్తృత నిఖీలు



ఇల్లందుకుంట, జూలై 10 (వాయిస్ టుడే): ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లందుకుంట ఎస్ఐ కాంత్రికుమార్ అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట పోలీసు స్టేషన్ పరిధిలోని ఇల్లందకుంట, సిరిసేడు గ్రామంలో కిరాణా షాపులు, హోటల్స్, పాన్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాంత్రి కుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని, దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా, సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.



## వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

హుజూరాబాద్, జూలై 10 (వాయిస్ టుడే): విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం విజయవంతం అయ్యిందని విద్యార్థి సంఘ నాయకులు కొలుగూరి సూర్యకిరణ్, రామారపు వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, రాష్ట్రంలో విద్యారంగం అధ్వానంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికలలో లెక్కలేనన్ని హామీలు ఇచ్చిందని కానీ వాటిని నెరవేర్చడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయవలసిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తుందని మండిపడ్డారు. సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4000 క్లస్టర్ స్కూల్స్ గా విలీనం చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు సుమారు 7000 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని అలాగే ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాకు పూర్తిస్థాయి జిల్లా విద్యాధికారులను నియమించాలని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు రాంపల్లి రోహిత్, రాహుల్ , సాయి తేజ, సందీప్, నవీన్, బన్నీ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
శనివారం 11 జూలై 2026



## జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

**టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏ బూ సి సంపత్**

హుజురాబాద్, జూలై 10 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతూ హుజురాబాద్ డిపో మేనేజర్ కు టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్ లు మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలు ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ప్రజల కోసం తీసుకొస్తున్న సౌకర్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడంలో జర్నలిస్టుల ప్రాత్ర కీలకమని అన్నారు. మా యొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్లుగా ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నందుకు ఆర్టీసీ సంస్థకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారు. దీనివల్ల జర్నలిస్టులకు అధిక భారం అవుతుందని ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి జర్నలిస్టులు వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరించడం వలన చార్జీల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ మా జర్నలిస్టులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు. భూపతి సంతోష్, జిల్లా కమిటీ నాయకులు దొడ్డే రాజేంద్రప్రసాద్, ఎండి కాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్ ముందస్తు జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ**

**మట్ట పవన్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు**

ఇల్లందుకుంట, జూలై 10 (వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తు జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు బండి సంజయ్ కుమార్ వీర అభిమాని మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యే సమాజ అభివృద్ధికి పునాది" అనే భావనతో ఈ చిన్న సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, బండి సంజయ్ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండి దీర్ఘాయుష్షుతో ఉండాలని, ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులు, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనకు ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి,ఉప్పుల శ్రీనివాసరెడ్డి,బచ్చల భానుచందర్,అరవింద్ రెడ్డి,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ పి డి ఎస్ బియ్యం పట్టివేత - కేసు నమోదు

హుజూరాబాద్ జూలై 10 (వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణంలో టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేస్తుండగా అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వాహనం శుక్రవారం లభ్యమయింది. అక్రమ బియ్యం తరలింపును అరికట్టే చర్యల్లో భాగంగా శుక్రవారం అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా మహేంద్ర బొలెరో వాహనం అనుమానాస్పదంగా కనపడింది. దానిని ఆపి తనిఖీ చేయగా అందులో 101 బియ్యం సంచులు కనపడ్డాయి. వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా పిడిఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిసింది. దీంతో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కు చెందిన నార్ల రవీందర్ గుప్తా వీటిని తరలిస్తున్నట్టు గుర్తించారు. పలువురు వద్ద కొనుగోలు చేసిన బియ్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకోవడంతో ఆయనపై కేసు నమోదు చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సివిల్ సప్లై ఫుడ్ ఇన్స్పెక్టర్ ఇల్లందుల వినోద్ కుమార్, కానిస్టేబుల్ వేణులు తెలిపారు.

# భారత ఎన్నికల సంఘాన్ని కలిసిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం

**ఎస్ఐఆర్ ప్రక్రియకు గడువు పెంచాలని విజ్ఞప్తి**

**-- డూప్లికేట్ ఓట్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి కోరిన వద్దిరాజు రవిచంద్ర**



న్యూఢిల్లీ, జూలై 10 (వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, లోక్‌సభ మాజీ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ తో కూడిన ప్రతినిధి బృందం శుక్రవారం న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్ లో భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధూ, డాక్టర్ వివేక్ జోషిలను కలిసి ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వినతిపత్రం అందజేసింది. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన బోయినపల్లి వినోద్ కుమార్, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ విజయవంతం కావాలంటే లిలిబూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో బీఎల్‌వోలకు పూర్తి అవగాహన లేకపోవడంతో పాటు అవసరమైన దరఖాస్తు ఫారాలు కూడా అందుబాటులో లేవని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో ఇలాంటి సమస్యలు గుర్తించిన తర్వాత కొంతమంది అధికారులను మార్చిన విషయాన్ని కూడా ఎన్నికల సంఘానికి వివరించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ తరఫున లిలిసుమారు 35 వేల మంది బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించి, ఓటర్లకు సహాయం చేస్తున్నట్లు వెల్లడించారు. ఓటరు జాబితాల ప్రక్షాళనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా ఆధార్ అనుసంధానం ద్వారా డూప్లికేట్ ఓట్లను గుర్తించడం సులభమవుతుందని సూచించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆధార్‌ను తప్పనిసరి చేయడం సాధ్యం కాదని, అయినప్పటికీ దాదాపు 99 శాతం మంది ఓటర్లు స్వచ్ఛందంగా ఆధార్ వివరాలు అందిస్తున్నారని ఎన్నికల సంఘానికి వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం 5 నుంచి 10 శాతం మాత్రమే పూర్తయిందని, పూర్తి స్థాయిలో పరిశీలన జరగాలంటే ఒకటి నుంచి రెండు నెలల పాటు గడువు పొడిగించాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు. తెలంగాణ--మహారాష్ట్ర, తెలంగాణ--కర్ణాటక, తెలంగాణ--ఆంధ్రప్రదేశ్, తెలంగాణ--ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదైన సందర్భాలు ఉన్నాయని పేర్కొంటూ, దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడికి ఒకే ఓటు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. బూత్ స్థాయిలో ఫారాలు, సిబ్బంది, సాంకేతిక సౌకర్యాల కొరత వల్ల ప్రక్రియ ఆశించిన వేగంతో సాగడం లేదని, కొత్త ఓటర్ల నమోదు, డూప్లికేట్ ఓట్ల తొలగింపు, అనర్హుల పేర్ల తొలగింపు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలంటే అదనపు సమయం అవసరమని వివరించినట్లు తెలిపారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వేల సంఖ్యలో డూప్లికేట్ ఓట్ల వివరాలను సేకరించి ఎన్నికల సంఘానికి నివేదికగా అందజేశామని, రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు తమ పార్టీ అధ్యయనంలో గుర్తించినట్లు వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, పూర్తిగా నిష్పాక్షికంగా, పారదర్శకంగా, ప్రతి అర్హుడైన పౌరుడికి న్యాయం జరిగేలా నిర్వహించాలని బీఆర్ఎస్ తరఫున ఎన్నికల సంఘాన్ని కోరినట్లు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. ఎన్నికల సంఘం తమ సూచనలపై సానుకూలంగా స్పందించిందని, గడువు పెంపుపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు.




## 26 డివిజన్ శ్రీ ఎల్లమ్మ గుడిలో పేదలకు చీరల పంపిణి

వరంగల్ ( వాయిస్ టుడే)జూలై 10: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 26 డివిజన్ చార్బౌలి లో ఎల్లమ్మ దేవస్థానం లో మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్ అధ్యక్షతన సుమారు 1500 మంది నిరు పేద మహిళలకు అమ్మవారి చీర లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా మాజీమంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు - సారయ్య, రాష్ట్ర బీ. సీ. ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సిరిసిల్ల, రాజయ్య,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,హాజరై నారు. ముఖ్య అతిధుల చేతులమీదుగా నిరుపేద మహిళలకు పంపిణి చేశారు. కార్యక్రమం లో ఏమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ ఎల్లమ్మ దేవస్థాన కమిటి మిత్ర యూత్ అసోసియేషన్ లక్ష్మి పురం ఎల్. బీ.నగర్ ఆధ్యర్వశీలో గత 20 ఏండ్లుగా అమ్మ వారి చీరెలను -నిరుపేద మహళలకు పంపిణి చేయడం పట్ల కమిటిని అభినశీదించారు, ఈకార్యక్రమం లో పి. సీ. సీ. డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్, మాజీ స్టాండిశీగ్ కమిటె చైర్మన్ మాజీ కార్పొరేటర్స్ గుండేటి నరేంద్రకుమార్,బస్వరాజు శిరీష -శ్రీమాన్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, సీనియర్ మహిళా నాయకురాలు గిరిగిరి పుష్పక్క, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కురివి పరమేష్, గొంటి గోపి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంటల రాజు, ఎన్. ఎస్. యూ. ఐ. మాజీ అధ్యక్షులు చాగంటి శ్రీనివాస్,నారగోని స్వప్న, దేవస్థాన కమిటి నెల్లుట్ల యెల్లయ్య, ఈగ శంకర్, సలహాదారులు రామా. బాబురావు, శనిగరం శ్రీధర్, ప్రతాపగిరి గణేష్, భోగ నాగరాజు, మహారాజు - శ్రీకాంత్ , నెల్లుట్ల బాబు , నెల్లుట్ల -పెద్ద కుమార్, శ్రీరంశెట్టి శ్రీకాంత్ , మార్త యుగేందర్ , బూర హరికృష్ణ, తత్తరి ప్రసాద్, వెంగల సత్యనారాయణ, శ్యామలకుమార్, పద్మ, వాణి, విజయ, లతో పాటు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమకొండ డీఎంహెచ్‌వోగా విధుల్లో చేరిన డాక్టర్ ఏ.అప్పయ్య



హనుమకొండ జిల్లా, జూలై 10(వాయిస్ టుడే): హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ ఏ.అప్పయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ గా జాయిన్ అయిన ఆయనను హనుమకొండ డిఎంహెచ్ఓ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని వారి వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ప్రజలకు మెరుగైనవైద్య సేవలు అందించాలని డిఎంహెచ్ఓ కు వారు సూచించారు.

## సమగ్ర ఓటర్ల జాబితా సవరణ డిజిటలైజేషన్ వేగవంతంగా పూర్తి చేయాలి

**బీఎల్ఓలకు పలు సూచనలు చేసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



హనుమకొండ జిల్లా జూలై 10 (వాయిస్ టుడే): ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ లో వేగం పెంచి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం దామెర మండలంలోని ఊరుకొండ గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను కలెక్టర్ చాహత్ బాజ్ పాయి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీఎల్ఓలు మొబైల్ ఫోన్ ద్వారా ఓటర్ల వివరాల మ్యాపింగ్, డిజిటలైజేషన్, దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఎలా నిర్వహిస్తున్నారో స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి అర్హ ఓటరిని ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన దరఖాస్తులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేసి సమగ్ర ఓటర్ల జాబితా సవరణను త్వరితంగా పూర్తి చేయాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, గ్రామపంచాయతీ సిబ్బంది, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ

**బాధిత కుటుంబాల జీవనోపాధి మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ, జూలై 10(వాయిస్ టుడే): భద్రకాళి మాడ వీధుల అభివృద్ధి పనుల నేపథ్యంలో ప్రభావితమైన కుటుంబాల జీవనోపాధికి భరోసా కల్పించే చర్యల్లో భాగంగా అర్హులైన 30 మంది బాధితులకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామక పత్రాలను శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి నియామక పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. బాధిత కుటుంబాల జీవనోపాధి మెరుగుపడేలా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం ప్రాధాన్యంతో అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, గృహ, ఉపాధి పథకాల ప్రయోజనాలు కూడా అర్హులైన కుటుంబాలకు అందేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి(వాయిస్ టుడే)జూలై10: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల శాఖ (MSME) కేంద్ర మంత్రి మరియు బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జీతన్ రామ్ మాంఝీ ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి, శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటం పొందారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ , ప్రోటోకాల్ ఏఈఓ లోకేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీ విద్యాసాగర్ రెడ్డి , ఆలయ పర్యవేక్షకులు శ్రీ సి. నాగభూషణం యాదవ్ , ఆలయ ఇన్‌స్పెక్టర్ ఎం. హరి యాదవ్ , ఏపీఆర్ఓ ఆర్. సుబ్రహ్మణ్యం , తహసీల్దార్ సుబ్రహ్మణ్యం , ఉప తహసీల్దార్ శ్రీ అనిల్ , దేవస్థానం అధికారులు, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# గులాబీ జెండాను మోసేవారిని గుండెల్లో పెట్టుకుంటా..

**కష్టకాలంలో అండగా ఉంటా..**
**కేసులు, బెదిరింపులకు భయపడేది లేదు**

**ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఏలు చురుగ్గా పాల్గొనాలి**

**మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఆర్ఎస్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం**

**పాల్గొన్న ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ వై. సతీష్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మన్నె క్రిశాంక్**



హనుమకొండ, జూలై 10(వాయిస్ టుడే): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కోసం కష్టకాలంలో అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను ఎప్పటికీ మరిచిపోనని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గులాబీ జెండాను మోసే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కోసం సభ్యత్వ నమోదు, సోషల్ మీడియా, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం స్నేహనగర్‌లోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రస్తుతం కొంత కష్టకాలం ఎదురవుతున్నప్పటికీ పార్టీ శ్రేణులు అధైర్యపడవద్దని సూచించారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో తనతో పాటు అనేక మంది నాయకులు, కార్యకర్తలు కేసులు, బెదిరింపులు, విమర్శలు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**ఎస్ఐఆర్‌లో పార్టీ శ్రేణుల పాత్ర కీలకం..**

ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు చురుకుగా పాల్గొనాలని వినయ్ భాస్కర్ కోరారు. ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేయడంలో ప్రజలకు సహకారం అందించాలని తెలిపారు. ఇందుకోసం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఓటర్ ఎన్యూమరేషన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

**బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో చివరి 14 రోజులు శ్రమించాలి: వై. సతీష్ రెడ్డి**

రెడ్కో మాజీ చైర్మన్, ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ వై. సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. బీఎల్వోలతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలని బీఎల్ఏలకు సూచించారు. చివరి 14 రోజులు క్షేత్రస్థాయిలో మరింత కష్టపడి పనిచేయాలని కోరారు. 2002 ఓటర్ జాబితా బీఎల్వోలు, ఈసీఐ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేయడంలో సహకరించాలని సూచించారు. ఎలాంటి నిబంధనల ఉల్లంఘనలు జరిగినా పార్టీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

**సోషల్ మీడియాను ప్రజలకు మంచి చెప్పే వేదికగా వినియోగించాలి: మన్నె క్రిశాంక్**

టీఎస్ఎండీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ.. సోషల్ మీడియా వేదికగా పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. "చిల్లర మాటలకు సమాధానంగా మనం చేసిన మంచిని చెప్పాలి. ఉద్యమకారులుగా, కేసీఆర్ సైనికులుగా తెలంగాణ కోసం గొంతెత్తాలి" అని అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా బలంగా ఉందని ప్రత్యర్థులే అంగీకరిస్తున్నారని పేర్కొన్నారు. వినయ్ భాస్కర్ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని, వాటిని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాను పార్టీకి, ప్రజలకు ఉపయోగపడే బలమైన సాధనంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

**నాయకులకు సన్మానం..**

కార్యక్రమం అనంతరం అతిథులను మెమెంటోలు, శాలువాలతో సత్కరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తున్న బీఎల్ఏలను అభినందించారు. బీఆర్ఎస్ నాయకుడు కొండపాక రఘు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ డా. కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, బీఎల్ఏలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**సీనియర్, జూనియర్ అసిస్టెంట్లను ప్రత్యేకంగా కేటాయింపు**

**బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశం**

హనుమకొండ జిల్లా, జూలై 10(వాయిస్ టుడే): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రవితో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలింగ్ కేంద్రాల వారీగా ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటలైజేషన్ పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు.

డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శని, ఆదివారాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఉన్న నేపథ్యంలో వివిధ శాఖలకు చెందిన సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లను తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. కేటాయించిన ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ బీఎల్ఓలకు ప్రత్యక్షంగా సహకరించాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రతి దరఖాస్తును సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం, అలసత్వానికి ఎలాంటి అవకాశం ఉండదని, లక్ష్య సాధనలో ప్రతి అధికారి, ఉద్యోగి పూర్తి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ ఎక్కడైనా వెనుకబాటు కనిపిస్తే వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌ను పూర్తి చేయడమే లక్ష్యంగా సమష్టిగాసి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో వార్డు వార్డులో కేంద్ర ఎన్నికల సంఘ సంఘం ప్రచారం

శ్రీకాళహస్తి,(వాయిస్ టుడే) జూలై 10: శ్రీకాళహస్తి పట్టణ పరిధిలోని 11మరియు 13వ వార్డులలో ఈరోజు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ సర్వే శ్రీ కార్యక్రమంలో మన పార్టీ సీనియర్ నాయకులు, కూటమి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులలో సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, బోగస్ ఓట్లు లేకుండా పక్కాగా ఓటర్ల జాబితా రూపొందించేలా అధికారులకు పలు సూచనలు చేశాను.మన ప్రజాస్వామ్య వ్యవస్థలో 'ఓటు హక్కు అత్యంత కీలకమైనది. నియోజకవర్గంలో ఎక్కడా ఎలాంటి అవకతవకలు లేకుండా అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ జరిగేలా మరియు ప్రజలందరికీ ఓటుపై పూర్తి అవగాహన కల్పించేలా మన కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యతతో ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ కాసరం రమేష్ రేణుకమ్మ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు భరోసా.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్సీ అంజి రెడ్డి కృషితో బాధితులకు ఆర్థిక సాయం**



ఝరాసంగం జూలై 10 (వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీరజ, నరసింహారెడ్డిలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ శ్రీ అంజి రెడ్డి కృషితో మంజూరైన ఈ చెక్కులను, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సహకారంతో కోహిర్ మండల బీజేపీ అధ్యక్షులు వైద్యనాథ్ ఆధ్వర్యంలో, కోహిర్ మండల ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తోందని, అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి బూత్ అధ్యక్షుడు వంశవర్ధన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ కోహిర్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కృషి చేస్తున్న పార్టీ నాయకత్వాన్ని స్థానికులు అభినందించారు.



## అరూరి అక్షిత URASI ఎస్థెటిక్స్, వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన కేటీఆర్**

**హైదరాబాద్ నార్సింగ్‌లో నూతన క్లినిక్ ప్రారంభోత్సవం**

కాజీపేట, జూలై10 (వాయిస్ టుడే): వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ కుమార్తె డాక్టర్ అరూరి అక్షిత నూతనంగా హైదరాబాద్ నార్సింగ్‌లో ఏర్పాటు చేసిన URASI ఎస్థెటిక్స్, వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ క్లినిక్‌లో అందించే ఎస్థెటిక్స్, వెల్‌నెస్ సేవల గురించి డాక్టర్ అరూరి అక్షితను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వైద్య రంగ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అరూరి అక్షితకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్తగా ప్రారంభించిన క్లినిక్ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి**

**నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి**

**పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**

**50, 9వ డివిజన్లలో రూ.1 కోటితో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



హనుమకొండ, జూలై 10 (వాయిస్ టుడే): వరంగల్ నగరాన్ని ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలంటే అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడం అత్యంత ముఖ్యమని, చిన్న తరహా పనులపైనా అధికారులు, కాంట్రాక్టర్లు అశ్రద్ధ చూపరాదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 50వ డివిజన్ సహకార్ నగర్, రెవెన్యూ కాలనీ, అలాగే 9వ డివిజన్ కాకతీయ కాలనీలోని సిక్కులవాడ ప్రాంతాల్లో సుమారు రూ.1 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను మంజూరు చేయించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ నగరం అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీ పడబోదని అన్నారు. నగరంలో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి పైపులైన్లు, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రజల సొమ్ముతో చేపట్టే ప్రతి పని నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి కావాలి. చిన్న పనులైనా ప్రజల దైనందిన జీవితాలతో ముడిపడి ఉంటాయి. కాబట్టి ప్రతి పనిని బాధ్యతగా తీసుకుని పూర్తి చేయాలి అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.ఈ పనులు పూర్తయితే కాలనీల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశుధ్య పరిస్థితులు కూడా మెరుగవుతాయని వ్యక్తం చేశారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ ఒక్కో డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు ఆదర్శవంతమైన జీవన వాతావరణం కల్పించేందుకు కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, అధికారులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే నాయిని..**

నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ బాలసముద్రం బంజారా తండా కాలనీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలసముద్రం ప్రాంతంలోని చాలా వరకు అంతర్గత రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులను పూర్తి చేశామని తెలిపారు. స్థానికంగా నివసిస్తున్న కుటుంబాలన్నీ ప్రభుత్వ స్థలంలో ఉన్నాయని, రానున్న ఆరు నెలల్లో వారికి పునరావాసం కల్పించిన అనంతరం సంబంధిత స్థలాలను ఖాళీ చేయాలని కోరారు. అప్పటి వరకు ప్రజలకు అవసరమైన తాత్కాలిక మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీల నాయకులు ప్రజల వద్దకు వస్తారని, అయితే ప్రజల కోసం నిరంతరం పనిచేసే వారెవరో, కేవలం మాటలు చెప్పేవారెవరో ప్రజలు గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.



## తిరుపతి ఐజర్ నందు ఏడవ వార్షికోత్సవం పురస్కరించుకొని వార్షికోత్సవ సంబరాలు

శ్రీకాళహస్తి,(వాయిస్ టుడే)జూలై 10: తిరుపతి ఐజర్ నందు ఏడవ వార్షికోత్సవం పురస్కరించుకొని వార్షికోత్సవ సంబరాలు నిర్వహించారు ఈ సంబరాలలో ఈ ఏడాది ఉత్తీర్ణత పొందిన విద్యార్థినీ విద్యార్థులకు, ముఖ్యఅతిథి నేషనల్ సెక్యూరిటీ అడ్వైసోరీ బోర్డు ఫార్మర్ చైర్మన్ సతీష్ రెడ్డి ఐజర్ డాక్టర్ శాంతాను భట్టాచార్య చేతుల మీదుగా ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు చేశారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మరియు సిల్వర్ మెడలను ప్రధాన ఉత్సవం చేశారు ఈ సందర్భంగా ఐజర్ డైరెక్టర్ మరియు నేషనల్ఖ సెక్యూరిటీ అడ్వైసోరీ బోర్డు ఫార్మర్ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ.ఐజర్ విద్యాసంస్థ విద్యార్థుల ప్రతిభను కనబరిచి, వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఈ విద్యా సంస్థ ఎంతగానో దోహదపడుతుందని ఈ విద్యాసంస్థలు విద్యాభ్యాసం చదివిన విద్యార్థిని విద్యార్థులు నేడు ఉత్తీర్ణత పొంది వారి జీవితంలో వారి పరిశోధనలో అత్యున్నత స్థానాన్ని సంపాదించుకోవాలని, తెలియజేశారు ఐఐటి ఐజర్నందు ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని అభివృద్ధి పరిచే విధంగా అనేక, సంక్షేమ పథకాలతో బ్యాంకు లోన్లను అందజేస్తుందని, విద్యార్థిని విద్యార్థులు ఈ బ్యాంక్ లోన్ ద్వారా తమ ప్రతిభను మరింత అభివృద్ధి చేసుకొని దేశ ప్రగతికి దోహదపడే విధంగా పరిశోధనలు కొనసాగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం 11 జూలై 2026

## జఫ్రాపూర్‌లో వివాహిత అదృశ్యం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 10: నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని జఫ్రాపూర్ లో కండర మల్లేశ్వరి అదృష్టమైంది. ఎస్ఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా కంటగుంటకు చెందిన మల్లేశ్వరి భర్త నాగరాజు తో కలిసి మూడేళ్లుగా జఫ్రాపూర్ లో ఉంటుంది. గురువారం నాగరాజు మేస్త్రి పనికి వెళ్లి వచ్చేసరికి ఆమె కనిపించడం లేదు. బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## బహుజన కళాకారుల సమావేశం విజయవంతం చేయండి

### బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 10: కళాకారుల ఐక్యత, సంస్కృతిక చైతన్యం మరియు భావి కార్యాచరణ పై చర్చించదరు అని,మాన్యవార్ కాన్షీరాం గారి వర్ధంతి తేదీ:-09/10/2026 న సందర్భంగా భారీ బహిరంగ సభలో కళాకారులు పాల్గొనవలసి ఉంటుంది, ఇందులో రాష్ట్రం స్థాయిలో జరిగే కార్యక్రమంలో/జిల్లా నిర్మల్ కు చెందిన కళాకారులు పాల్గొనవలసిన తేదీ:-12/7/2026 రాష్ట్ర పార్టీ కార్యాలయం హైదరాబాదులో కళాకారుల రియాహల్స్‌లి ఉంటుంది మీ పేరు,మీ చిరునామా,మీ కళానైపుణ్యం వివరములు జిల్లా/అసెంబ్లీ కమిటీలకు ఇవ్వాలని పోన్ నంబరు 9440228528.సంప్రదించాలని అక్టోబర్ లో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనే ప్రజలను చైతన్య పరుస్తూ వారి జీవితాలలో వెలుగు నింపే బాధ్యత వహించగలరని కళాకారుల మరియు రచయితలు తప్పకుండా ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ తెలియజేయడం జరుగింది.

## టి యు డబ్ల్యు జె భద్రాద్రి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గా సోముల గిరిప్రసాద్



భద్రాచలం, జూలై 10: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( TUWJ - IJU) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా సీనియర్ జర్నలిస్ట్ సోముల గిరి ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన యూనియన్ సమావేశం లో ప్రెస్ అకాడెమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, టి యు డబ్ల్యు జె . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామనారాయణ సమక్షం లో గిరి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. గిరి ప్రసాద్ తన వృత్తి ప్రస్థానం లో ప్రజాశక్తి నుండి నేటి వరకు సుదీర్ఘ కాలం నిబద్ధత, అంకితభావం కలిగిన జర్నలిస్ట్ గా కొనసాగుతున్నారు. సామాజిక బాధ్యత తో, వామపక్ష, అభ్యుదయ భావాలతో, ప్రజా కోణం లో వార్తలు, ప్రత్యేక కథనాలు, విశ్లేషణలు అందించిన “సోముల గిరిప్రసాద్ “ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యూనియన్ జిల్లా కమిటి ఆధ్వర్యం లో కృషి చేస్తానని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్ ల సహకారం తో తమ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గిరి ప్రసాద్ ఎన్నిక పట్ల జర్నలిస్టులతో పాటు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, సామాజిక, వ్యాపార ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో ఐ జె యు జాతీయ సెక్రెటరీ జనరల్ సోమసుందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణా రెడ్డి, టి యు డబ్ల్యు జె భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జె వి రత్నం, కార్యదర్శి జునుమాల రమేష్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 10: భైంసా మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలనుశుక్రవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అందజేశారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో ఇందిరమ్మ పథకానికి ప్రభుత్వం నిధులు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. దశల వారిగా అర్హులైనా వారందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తానన్నారు. గత పది సంవత్సరాల కాలం లో అప్పటి ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల పేదలకు ఇండ్ల నిర్మాణానికి నిధులు రాలేదన్నారు.. కార్యక్రమం లో ఎంపీడీఓ నిరజ్ కుమార్, సర్పంచ్ లు సిరం సుష్మరెడ్డి, సిరం రాజమణి శ్రీనివాస్, అప్పాల రాకేష్, అశోక్, సుధాకర్,గంగాప్రసాద్,బాలాజీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## యన్మన్ గండ్ల గ్రామంలో సంపూర్ణంగా మద్య నిషేధం

మహబూబ్నగర్ జిల్లా జులై 10 (వాయిస్ టుడే) : జడ్చర్ల నవాబు పేట్ మండలం ఎన్మన్ గండ్ల గ్రామంలో స్వచ్ఛందంగా మద్యపానం నిషేధం చేసినట్లు శుక్రవారం గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్, మీడియా ద్వారా ప్రకటించారు . గతంలో గ్రామంలో పది నుంచి 12 బెల్ట్ షాపులు ఉండేది ఈమద్యం వల్ల గతంలో గ్రామంలో తరచుగా గొడవలు అల్లర్లు జరిగేవి వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ గౌడ్ పంచాయతీ వార్ సభ్యుల సహకారంతో గ్రామస్తుల అండదండలతో గ్రామంలో సంపూర్ణంగా మధ్య మధ్య నిషేధానికి పడుకున్నారు ఈ భాగంగా బెల్టు షాపు యజమానులతో మాట్లాడి వారిని మద్యం విక్రయించకుండా ఒప్పించారు అలాగే గ్రామస్తులంతా ఎందుకు సహకరించడంతో బెల్టు షాపులో యజమానులు తాము మద్యం బందు చేస్తామని చందంగా లెటర్లు రాశి ఇవ్వడం జరిగింది దీనితో పది రోజుల నుండి ఎన్మనగండ్ల గ్రామంలో మద్యం విక్రయాలు పూర్తిగా నిలిపివేశారు. ఈ నిషేధంతో గ్రామస్తులు సర్పంచి రంజిత్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా అభినందిస్తూ వర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యాసంస్థల బంద్ జయప్రదం

### విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ మొండివైఖరి నశించాలి

### వెంటనే పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

### వామపక్ష విద్యార్థి సంఘాల నేతల డిమాండ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 10: రాష్ట్రంలోని విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తుతూ, వామపక్ష విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన విద్యాసంస్థల బంద్ నిర్మల్ జిల్లాలో అత్యంత విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఈ బంద్‌కు మద్దతు తెలిపి స్వచ్ఛందంగా మూసివేశాయి. విద్యా రక్షణాకై విద్యార్థులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి రోడ్లపైకి చేరి నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల ముఖ్య నాయకులు స్ ఫ్ ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ ఏ ఐ స్ ఫ్ జిల్లా అధ్యక్షులు కైలాస్ పి డి స్ యూఅధ్యక్షులు సింగరి వెంకటేష్ పి డి స్ యూజిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ .. కార్పొరేట్ శక్తులకు ఊతమిస్తూ, ప్రభుత్వ విద్యా రంగాన్ని పడకేయించేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. జిల్లాలోని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి కింది డిమాండ్లను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్: గత 6 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలి.

ఫీజుల నియంత్రణ: ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యంగా సాగుతున్న ఫీజుల దోపిడీకి తక్షణమే అడ్డుకట్ట వేయాలి.

విద్యా హక్కు చట్టం: ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని (ర్ టీ ఇ) రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయాలి.

పీజీ కళాశాలలో రెగ్యులర్ క్లాసులు: నిర్మల్ జిల్లాలోని పీజీ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే రెగ్యులర్ తరగతులను ప్రారంభించాలి.

నవోదయ స్కూళ్ల ఏర్పాటు: జిల్లాలో నవోదయ పాఠశాలల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ (చొరవ చూపించాలి) చూపించి నిధులు కేటాయించాలి.

మౌలిక సదుపాయాలు: ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు, గదుల కొరతను తక్షణమే తీర్చాలి.


అధికారుల నియామకం: జిల్లాలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ (మండల విద్యాధికారి), డి ఈ ఓ( పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

గురుకులాలకు సొంత భవనాలు: అద్దె భవనాల్లో కొట్టుమిట్టాడుతున్న గురుకుల పాఠశాలలు, హాస్టళ్లకు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలి.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్: బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి బకాయి ఉన్న రూ. 250 కోట్లను వెంటనే విడుదల చేయాలి. మధ్యాహ్న భోజనం ఒ కాస్మొటిక్ ఛార్జీలు: ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలి. అలాగే హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న కాస్మొటిక్ ఛార్జీలను వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ప్రగతి భవన్ ముట్టడికి కూడా వెనకాడబోమని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ నితిన్ ఏ ఐ స్ ఫ్ కృష్ణా నితిన్ పి డి స్ యూశ్రీహరి కార్తీక్ కిరణ్ ఏ ఐ పి స్ యూజిల్లా కార్యదర్శి పరమేశ్వర్ నాయకులు తదుగురు పాల్గొన్నారు.

## రైతుల అపూర్వ స్పందనకు కృతజ్ఞతలు


### రైతు ఆశీర్వాద సభ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు



వెంకటాపురం (వాయిస్ టుడే) : మధిర నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించిన రైతు ఆశీర్వాద సభను ఘన విజయవంతం చేసిన రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, స్వచ్ఛందంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి రైతు ఆశీర్వాద సభ నిదర్శనంగా నిలిచిందన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతుల అభ్యున్నతికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వెంకటాపురం గ్రామం నుంచి వందలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన రైతాంగానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రైతులు చూపించిన విశ్వాసం తనపై మరింత బాధ్యతను పెంచిందని, వారి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానన్నారు.సభ నిర్వహణలో అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛందంగా సేవలందించిన ప్రతి ఒక్కరినీ సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు.ప్రజల ఆశీర్వాదం, రైతుల అండదండలతో వెంకటాపురం గ్రామం అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని బొగ్గుల గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే తన రాజకీయ జీవితానికి ప్రధాన లక్ష్యమని, రైతుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## రైతు విజయోత్సవానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

### రైతు ఆశీర్వాద సభ విజయవంతం కావడంలో భాగస్వాములైన రైతులు, ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులకు కర్నాటి సుధాకర్ రెడ్డి అభినందనలు



వెంకటాపురం (వాయిస్ టుడే) : మధిర నియోజకవర్గంలోని జగన్నాధపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభకు విశేష స్పందన లభించడం పట్ల కర్నాటి సుధాకర్ రెడ్డి, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సభను విజయవంతం చేసిన రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు రైతాంగం విశేష మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన రైతుల స్పందన వ్యవసాయ రంగ అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేసిన రైతులకు, కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులు చూపిన విశ్వాసం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజా సేవతో పాటు రైతుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. సభ నిర్వహణలో సమన్వయంతో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ, మీడియా ప్రతినిధులు, సేవాభావంతో పనిచేసిన స్వచ్ఛంద కార్యకర్తల సేవలను కర్నాటి సుధాకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రైతుల ఆశీస్సులు, ప్రజల ఆదరణే తనకు అతిపెద్ద బలమని పేర్కొన్న ఆయన, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రైతుల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని కర్నాటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఖమ్మం పర్యటనలో అభివృద్ధి ఎక్కడ..?

### వ్యక్తిగత దూషణలే సీఎం ఎజెండా: బాదావత్ బాలాజీ

### కేసీఆర్ హయాంలో జిల్లాకు వందల కోట్ల అభివృద్ధి నిధులు.. రేవంత్ పర్యటనలో మాత్రం రాజకీయ విమర్శలే వైరా నియోజకవర్గం నాయకులు బాదావత్ బాలాజీ




వైరా (వాయిస్ టుడే ప్రతినిధి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త ప్రాజెక్టులు, నిధుల ప్రకటనలు చేయకుండా ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడానికే పరిమితమయ్యారని వైరా నియోజకవర్గం నాయకులు బాదావత్ బాలాజీ తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి పర్యటన అంటే కొత్త అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రకటనలు, జిల్లాకు ఉపయోగపడే నిర్ణయాలను ఆశిస్తారని, కానీ ఖమ్మం పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ అంచనాలను పూర్తిగా నిరాశపరిచారని అన్నారు. అభివృద్ధి, ప్రగతి, ప్రజా సంక్షేమ అంశాలను పక్కనబెట్టి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్), బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌లపై వ్యక్తిగత విమర్శలు, దూషణలకే ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజా వేదికలను రాజకీయ ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలకు ఉపయోగించడం ముఖ్యమంత్రి పదవికి తగిన విధానం కాదని అన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఖమ్మం జిల్లాకు వచ్చిన ప్రతిసారీ వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు ప్రకటించి రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేశారని బాలాజీ గుర్తు చేశారు. ఆ పర్యటనలు జిల్లాకు అభివృద్ధి దిశగా మైలురాళ్లుగా నిలిచాయని అన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనలో జిల్లాకు కొత్తగా ప్రకటించిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమం ఏదీ కనిపించలేదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్పష్టమైన హామీలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. అభివృద్ధి కంటే రాజకీయ విమర్శలకే ఎక్కువ సమయం కేటాయించడం ప్రజలను నిరాశకు గురిచేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు రాజకీయ ఆరోపణలు వినడానికి కాకుండా ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, సాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వ నిర్ణయాలను ఆశిస్తున్నారని బాలాజీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన హోదాకు తగిన విధంగా వ్యవహరించి ప్రతిపక్షాలపై వ్యక్తిగత విమర్శలను పక్కనబెట్టి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ పర్యటన ద్వారా కొత్తగా ఒరిగిందేమీ లేదని, భవిష్యత్‌లో అయినా రాజకీయ విమర్శలకు బదులుగా అభివృద్ధి కార్యాచరణతో ప్రజల ముందుకు రావాలని వైరా నియోజకవర్గం నాయకులు బాదావత్ బాలాజీ ప్రభుత్వాన్ని కోరారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**